
కర్నూలు | నంద్యాల
# వార్త
20 అక్టోబర్ 2025 సోమవారం పేజీలు 4

## బాధిత కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ ; ఏం పీ

**కర్నూలు అక్టోబర్ 19 ప్రభాతవార్త ప్రతినిధి :**
ఆస్పరి మండలం చిగిలి గ్రామంలో ఈతకు వెళ్లి నీటి కుంటలో ప్రమాదావశాత్తు మృతి చెందిన ఆరుగురు విద్యార్థుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందింది... గత నెల 20 వ తేదీన చిగిలి గ్రామంలో ఐదవ తరగతి చదువుతున్న శశి కుమార్, కిన్నర సాయి, సాయి కిరణ్ , వినయ్, భీమేష్, మహబూబ్ లు పాఠశాల వదిలిన తరవాత ఈత కొట్టెందుకు నీటి కుంటలోకి దిగి ప్రమాదవశాత్తు మృతి చెందారు... పార్లమెంట్ వర్షాకాల సమావేశాలలో భాగంగా ఢిల్లీలో ఉన్న ఎంపీ నాగరాజు విషయం తెలుసుకుని ఘటన పై అధికారులతో మాట్లాడటంతో పాటు, అదే రోజు ఢిల్లీకి వెళ్లిన సీఎం చంద్రబాబు ను కలిసి బాధిత కుటుంబాలను ఆదుకోవాలని కోరారు...పిల్లలు చనిపోయి నష్టపోయిన కుటుంబాలను ఆదుకోవాలన్న ఉద్దేశం తో ముఖ్యమంత్రి సహాయ నిధికి ఎంపీ సిఫార్సు చేయగా, ఒక్కో కుటుంబానికి రెండు లక్షల చొప్పున మంజూరయ్యాయి.. ఈ మేరకు సీఎంఆర్ఆఫ్ చెక్కులను ఎంపీ నాగరాజు నగరంలోని తన కార్యాలయం బాధిత కుటుంబాలకు అందజేశారు... ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ పిల్లలను కోల్పోయిన వారి కుటుంబాలకు ఏమి ఇచ్చిన ఆ లోటు తీర్చలేమని, బాధిత కుటుంబాలకు కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటుందని తెలిపారు.



## నంద్యాల జిల్లా ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు

**: మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్**



**నంద్యాల, అక్టోబరు 19,ప్రభాతవార్తప్రతినిధి**
రాష్ట్ర న్యాయ శాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి వర్యులు ఎన్.ఎం.డి. ఫరూక్ నంద్యాల జిల్లా ప్రజలందరికీ దీపావళి పండుగ శుభాకాంక్షలు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ... ఖిఖీఈ దీపావళి పర్వది నం నంద్యాల జిల్లా ప్రజల జీవితాల్లో కొత్త వెలు గులు నింపాలని, ప్రతి ఒక్కరి ఇంట సుఖసంతో షాలు, ఆనందాలు వెల్లివిరియాలని కోరుకుంటు న్నాను అన్నారు . ఈ పండుగ రోజున ప్రతి ఒక్కరూ సురక్షితంగా, అన్యోన్యంగా ఉంటూ, పర్యావరణ హితంగా దీపావళిని జరుపుకోవాలనిఖిఖి ఆకాంక్షిం చారు. రాష్ట్ర ప్రజలంతా శాంతి, సౌభాగ్యాలతో జీవించాలని, ఈ పండుగ చీకట్లను పారదోలి వెలుగును, ఆశను నింపే గొప్ప పండుగ అని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు. నంద్యాల జిల్లా అభివృద్ధికి, సంక్షేమానికి తమ కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని మంత్రి ఫరూక్ తెలిపారు

# అటవీశాఖలో.. భద్రతలేని ఉద్యోగం..!?

- సంవత్సరాల తరబడి చాలనివేతనాలతో జీవితాలు
- ప్రాణాల సవాసంతో అటవీశాఖలో విధి నిర్వహణ
- విధులు నిర్వహిస్తున్న ప్రొటెక్షన్ వాచ్చరు విద్యుత్‌షాక్‌తో మృతి
- కూరమృగాలు, పెద్దపులులు, వన్యప్రానులతో సవాసం
- కుటుంబాలకు దూరంగా ఉంటూ అడవిలోనే జీవన స్థితిగతి



**శ్రీశైలం - నాగార్జునసాగర్ పెద్దపులుల అభయారన్యంలో ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా విధి నిర్వహణ చేస్తూ కుటుంబాలకు దూరంగా ఉంటూ సంవత్సరాల తరబడి మాకు ప్రభుత్వ ఉద్యోగులుగా అవకాశం వస్తుందనే ఒక చిన్న ఆశతో ఉన్నత చదువులు చదివిపేదరీకంలో నలుగుతూ దొక్కాడితే రెక్కడాని బ్రతుకులో చీకటి జీవితాలుగా కొనసాగుతున్న అడవిలో వన్యకూరమృగాలు, పెద్దపులులు, విష స్వరాల మధ్యలో ప్రాణాలను లెక్కచేయకుండా అధికారులు చెప్పిన మాట కోసం తమ జీవితాలను అడవికి అంఖితం చేసి చివరకు చాలిచాలని వేతనాలతో విధులు నిర్వహిస్తూ కుటుంబ పోషణ భారమైన్నప్పటికి అడవిలోనే జీవితాలను ప్రాణాలను కోల్పోతున్న నల్లమల అటవీ ప్రాంతంలోని శ్రీశైలం - నాగార్జున సాగర్ పెద్దపులుల అభయారణ్యంలో విధులు నిర్వహిస్తున్న ప్రొటెక్షన్ వాచ్చర్ల జీవనశైలి, స్థితిగతులపై పాఠకులకు ప్రభాతవార్త ప్రత్యేక కథనం...**

**ఆత్మకూరు, అక్టోబర్19, ప్రభాతవార్త:**
ఆత్మకూరు వన్యప్రాణి అటవీ డివిజన్ లో పరిధిలో వెలుగోడు, ఆత్మ కూరు, శ్రీశైలం, బైర్లూటి, నాగులూటి, రేంజ్ లతో పాటు యాంటి పోచింగ్ స్ట్రైకింగ్ పోర్ట్స్ రిజర్వు క్రింద విధులు నిర్వహిస్తు న్న ప్రొటెక్షన్ వాచ్చర్లు 2012 సంవత్సరంలో బేస్‌క్యాంపులను ఏర్పాటు చేసి అడవి, వన్యప్రానుల సంరక్షణ చేస్తూ విధి నిర్వహణలో అడవిలోనే జీవనం కొనసాగిస్తున్నారు.కుటుంబాలకు దూరంగా ఉంటూ వారంలో ఒకరోజు ఇంటికి వెళ్లే అవకాశం అటవీశాఖ అధికారులు కల్పించారు. విధి నిర్వహనలో ప్రాణాన్ని అరచేతిలో పెట్టుకోని వన్యక్రూరమృగాలు ఎలుగుబంటి, పెద్దపులి, చిరుతపులితో పాటు విష స్వరాలు మధ్య విధులు నిర్వహించాల్సి ఉంటుంది. ఈ ప్రొటెక్షన్ వాచ్చర్లకు ఎన్నో విదాలుగా ప్రాణ సంకటం ఏదో ఒక రూపంలో ఎదురు వుతునే ఉంటుంది. ముఖ్యంగా బేస్ క్యాంపులో విధులు నిర్వహిస్తున్న ప్రొటెక్షన్ వాచ్చర్లకు..

• వివరాలు 2లో

## దీపావళి శుభాకాంక్షలు

**: మంత్రి టీజీ భరత్, కలెక్టర్ డా.సిరి**



**కర్నూలు, అక్టోబర్ 19, ప్రభాతవార్త :**
రాష్ట్ర పరిశ్రమలు,వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్, కర్నూలు జిల్లా కలెక్టర్ డాక్టర్ సిరి జిల్లా ప్రజలందరికీ దీపావళి పండుగ సంద ర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియచేశారు. అంధకారంపై వెలుగు విజయం సాధించిన దీపావళి పండుగ ప్రతి కుటుంబానికి ఆనందం, ఐకమత్యం, సంతోషం నింపాలని ఆకాంక్షించారు.ఈ దీపావళి ప్రతి ఇంటికి వెలుగు మాత్రమే కాదు, ఆశ, అభివృద్ధి, సంక్షేమం కూడా తీసుకురావాలన్నారు.. ప్రతి ఒక్కరికి అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందేలా ప్రభుత్వం కృషి చేస్తోందని ఆయన తెలిపారు. ఈ దీపావళి అందరి జీవితాల్లో వెలుగులా మారాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో నిండిపోవాలని హృదయపూర్వకంగా కోరుకుంటున్నానని వారు అన్నారు.



# ప్రధాని శ్రీశైలం పర్యటనలో.. భద్రతా లోపం..!?

**: ప్రోటోకాల్ లిస్ట్‌లో లేని వ్యక్తులు హల్‌చల్**
**: ఆలస్యంగా వెలుగు చూసిన వైనం**

**శ్రీశైలంప్రాజెక్టు, అక్టోబరు19,ప్రబాతవార్త**
ఈ నెల 16 వ తేదిన ప్రధాని నరేంద్రమోదీ శ్రీశైలం పర్యటన జరిగింది.ఆయన రాక సందర్భంగా ఏర్పాట్లపైన,భద్రతపైన ఐఎఎస్‌లు,ఐపిఎస్‌ల అధికారులు క్షేత్రసా ్థయిలో పరిశీలన, సమీక్షలు,సమావేశాలు చేసి విజయవంతం చేసారు.ఎటువంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేసారు.ప్రధానికి స్వాగతం పలికేందుకు ముందుస్తుగా కూటమి నాయకుల నుండి పోలీస్ అధికారులు ప్రోటోకాల్ ప్రకారం జాబితాను సిద్దం చేసారు.దాని ప్రకారమే వ్యక్తులు కలవాల్సి ఉంది.అయితే ఒకరికి కేటాయించిన పాసును మరోకరు మెడలో వేసుకొని ప్రధాని తిరుగు ప్రయాణంలో సుండిపెంటహెలిప్యాడ్ వద్ద బాజాపాకు చెందిన వ్యక్తులు ప్రధానిని కలసినట్లు చర్చానీయాంశంగా మారింది.ఒక వ్యక్తి నంద్యాల బాజాపాకు చెందిన ముఖ్యనేత వాహన డ్రైవర్,రెండవ వ్యక్తి సుండిపెంటకు చెందిన వ్యక్తి అని అలస్యంగా వెలుగు చూసింది.ఈ ఘటన ప్రధానితో దిగిన ఫోటోలు సోషల్ మీడియాల్ వైరల్ కావడంతో అసలు విషయం బయటికి పొక్కినట్లు సమాచారం.ఈ విషయం తెలిసిన వెంటనే ఎలక్ట్రానిక్ మీడియాలో కూడా కథనాలు వెలువడ్డాయి.ఈ విషయంపై బాజాపా అధినాయకత్వం సీరియస్‌గానే స్పదించినట్లు తెలిసింది.అనుమతులు లేని వ్యక్తులు ప్రధానిని కలవడంలో భద్రత వైపల్యం అనాలా,లేక బాజాపా నాయకుల నిర్లక్ష్యదోరణి అనలా అన్నది వెలుగచూడాల్సి ఉంది.ఈ విషయంపై పోలీస్‌శాఖ,బాజాపా ఎటువంటి చర్యలకు ఉపక్రమిస్తాదో వేచి చూడాల్సి ఉంది.



## అంకెల గారడి..
# ఆట (మట్కా)..!

**: గ్రామాలలో చెలరేగుతున్న మట్కా**
**: బలవుతున్న పేదలు**
**: ఆన్ లైన్ లోనే మట్కా జూదం..**
**: చోద్యం చూస్తున్న ఖాకీలు**



**మనిషి జీవితాన్ని దుర్వాసనాలు నాశనం చేస్తున్నాయి.మట్కా మహమ్మారి బారిన పడి కుటుంబాలు బుగ్గి పాలవుతున్నాయి. వంద అంకెలతో ఆడే జూదమే మట్కా పేరుతో చెలామణి చేస్తున్నారు. రూపాయికి ఎనబై రూపాయలు వస్తాయనే అత్యాశతో అంకెలతో పోటీ పడి జూదం ఆడి ఆర్థికంగా నష్టపోతున్నారు. మట్కా ఆడుతున్న వారు సర్వం పోగొట్టుకుంటున్నప్పటికి మట్కా డాన్ లు మాత్రం కోటీశ్వరులుగా మారుతున్నారు. దశాబ్దాల క్రితం పేపర్ల మీద నడిపించిన మట్కా నేడు సెల్ ఫోన్లలో వ్యసనపరులను శాసిస్తోంది.**


**ప్యాపిలి అక్టోబరు 17 ప్రభాతవార్త;**
ప్యాపిలి మండలంలో చాప కింద నీరులా సాగుతున్న మట్కాపై ప్రభాత వార్త కథనం. మండల పరిధిలోని పలు గ్రామాల్లో మట్కా నంబర్ల ఆట జోరుగా సాగుతోందని చెప్పుతున్నారు. జూదమాడి కుటుంబాలు నాశనం అవుతున్నాయని హుసేనాపురం, పిఆర్.పల్లె, గుడిపాడు, కొమ్మెమర్రి, మరిన్ని గ్రామాలలో మూడు ఓపెన్లు, ఆరు క్లోజులుగా మట్కా సాగుతోందని చమత్కరిస్తున్నారు. మధ్యాహ్నం, సాయంత్రం, రాత్రి కంపెనీల పేరుతో మూడు పూటలు మత్కారాయుళ్ళ నుండి డబ్బులను దోచుకుంటున్నారు. సెల్ ఫోన్ లో నంబర్లను నమోదు చేయడం, మట్కా నిర్వాహకులు నిర్ణయించిన నంబర్లను ఆడిన వారికి డబ్బులను ఆన్ లైన్ లోనే ట్రాన్స్ పర్ చేయడం దినచర్యగా మార్చుకున్నారు. ఎటువంటి అనుమతులు లేకుండ మట్కాను నిర్వహిస్తున్న వారిపై పోలీసులు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని పలు గ్రామాల ప్రజలు చెప్పుతున్నారు. మట్కా నిర్వాహకులు అందించే మామూళ్లకు ఆశపడి ఖాకీలు కూడ నివారణ చర్యలు తీసుకోవడం మరిచిపోయారని చమత్కరిస్తున్నారు. పేద కుటుంబాలను నాశనం చేస్తున్న మట్కాను నివారించాలని గ్రామాల ప్రజలు కోరారు...









# విద్యుత్ షాక్‌తో ప్రొటెక్షన్ వాచర్ లక్ష్మణ్‌నాయక్ మృతి

– మరో ముగ్గురు ప్రొటెక్షన్‌వాచర్లకు తప్పిన ప్రమాదం – ఫారెస్టు అధికారుల్లో ఉలికిపాటు
– ఫారెస్టులో వన్యప్రాణుల కోసం కరెంటు పెట్టి వేటగాళ్ళ పథకం
– సంఘటన సమీపంలో మోటార్ సైకిల్ – విచారణ చేపట్టిన పోలీసులు





**పాములపాడు, అక్టోబర్ 19, ప్రభాతవార్త ః** అడవి సంరక్షణ, వన్యప్రాణుల సంరక్షణ కోసం నిత్యం తమ జీవితాలను పణంగా పెట్టి ఫారెస్టు అధికారులు రాత్రి పగలు తమ తమ బిటి పరిధిల్లో విధి నిర్వహణ చేస్తున్నారు. అందులో భాగంగా శనివారం రాత్రి సుమారు 10 గంటల సమయంలో పాములపాడు మండలం బానకచర్ల సమీపంలోని ఫారెస్టు బీట్ అఫీసర్ వెంకటేశ్వర్లు సమక్షంలో ప్రొటెక్షన్ వాచర్లు చింతకుంట ,, రాముడు, రాంభూపాల్, విజయ్‌కుమార్, అరుణ్‌కుమార్, లక్ష్మణ్ నాయక్‌లు పె ట్రోలింగ్ నిర్వహిస్తున్న సమయంలో ఓ మోటార్ రోడ్డుదూరంగా ఫారెస్టులో ఉండడంతో అనుమానంతో ఫారెస్టులోకి ప్రొటెక్షన్ వాచర్లు వెళ్లారు. కంటికి కనిపించని బైండింగ్ వైర్ కరెంటుతో ఉండడంతో ముందుకు వెళ్లిన ప్రొటెక్షన్ వాచర్ లక్ష్మణ్ నాయక్‌కు తగలడంతో ఒక్కసారిగా గట్టిగా కరెంటు వైర్ అని కేకలు వేయడంతో మిగిలిన నలుగురు వాచర్లు ఒక్కసారిగా వెనక్కువచ్చి ఊపిరిపీల్చుకొని వైర్ వెంట వచ్చి 11 కెవికి కరెంటు సప్లయిని తీసివేసి వెంటనే లక్ష్మణ్‌నాయక్‌కు ఆత్మకూరు వైద్యశాలకు తరలించారు. అప్పటికే లక్ష్మణ్‌నాయక్ మరణించినట్లు డాక్టర్లు పేర్కొన్నారు. ఈ ఘటనతో ఫారెస్టు అధి .కారులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు... ఈ కరెంటు వైర్లు తాకి ఈప్రాంతంలో నక్క, జంగపిల్లిలు మృతి చెందాయి. సంఘటన స్థలానికి సమీపంలో ఏపీ 39ఎంపి 9020 నంబరు గల మోటార్ సైకిల్ ఉండడంతో మోటార్ సైకిల్ అధారంగా పోలీసులు విచారణ చేపట్టారు. ఈ మోటార్ సైకిల్ మిడుతూరు మండలం జలకనూరు గ్రామానికి చెందిన టి వెంకటేశ్వర్లుదిగా గుర్తించి విచారణ వేగవంతం చేశారు. ఫారెస్టు అధికారులు డాగ్ స్క్వాడ్‌ను తెప్పించి ఘటన విచారణ చేయగా డాగ్‌స్క్వాడ్ భానుముక్కల వైపుగా వెళ్లడంతో అటువైపుగా పోలీసు అధికారులు పరుగులు తీశారు. ఈఘటనపై ఫారెస్టు బీట్ అఫీసర్ వెంకటేశ్వర్లు ఫిర్యాదు మేరకు పాములపాడు ఎస్ఐ సురేష్‌బాబు కేసు నమోదుచేసుకొని లక్ష్మణ్‌నాయక్ మృతదేహాన్ని పోస్టుమార్టం తరలించారు. ప్రొటెక్షన్ వాచర్ లక్ష్మణ్ నాయక్ వెలుగోడు గ్రామంలో జమ్మినగర్‌కు చెందినవారు. ఆయనకు భార్య, ఇద్దరు కూతుళ్లు, ఇద్దరు కూమారులున్నారు. లక్ష్మణ్‌నాయక్ మరణంతో కుటుంబంలో విషాదచాయలు అలుముకున్నాయి.

లక్ష్మణ్‌నాయక్ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందిః ఫారెస్టు రేంజ్ అఫీసర్– జీసన్ అహ్మద్ తహిర్..లక్ష్మణ్ నాయక్ కుటుంబానికి ప్రభుత్వం నుండి అన్నివిధాలుగా సహకారం ఉంటుందని కుటుంబానికి రావాల్సి న ప్రయోజాలన్ని వచ్చేవిధంగా చూస్తామన్నారు.

వేటగాళ్ళ పథకం ఎప్పటి నుంచి...భానకచర్ల సమీపంలోని ఫారెస్టులో కొంతకాలం నుండి వేటగాళ్ళ పథకం కొనసాగిస్తున్నట్లు సంఘటన స్థలం రుజువు చేస్తుంది. కరివేన విద్యుత్ సబ్‌స్టేషన్ నుండి భానకచర్లకు గ్రామానికి వెళ్లె 11కెవి లైన్‌కు వేటగాళ్లు ఎంతో నైపుణ్యం కలిగిన రీతిగా ఫారెస్టులో సుమారు 561 మీటర్ల వరకు కర్రలు పాతి కర్రల పైభాగంలో మద్యం సీసాలను పైకప్పుగా తొడిగి ఆ సీసాలకు కంటికి కనబడని సన్నటి బైండింగ్ వైరును చుట్టుకుంటూ 561 మీటర్ల వరకు వైర్‌లో పెట్టారు. ఈ వైరు దాదాపుగా ఏవ్వరికి కనిపించనివిధంగా ఉంటుంది వేటగాళ్లు రాత్రిళ్తు కరెంటు సప్లయి ఇచ్చి అడవి జంతువుల వేట కొనసాగిస్తున్నట్లు తెలిసింది. భానకచర ,, భానుముక్కల గ్రామాల ప్రజల ఈసంఘటన స్థలాన్ని చూసి ఒక్కసారిగా భయాందోళన చెందారు. రైతులు నిత్యం, గొర్లకాపర్లు, పసుల కాపర్లు వెళ్తుంటారని ఇంతటి అఘాయిత్యానికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని కోరుతున్నారు. ఈకార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ రమణ, చెన్నయ్య, ఫారెస్టు అధికారులు పాల్గొన్నారు.

## గోపవరంలో కార్టన్ సెర్చ్

**మహానంది, అక్టోబరు 19, ప్రభాతవార్త ః**



మహానంది మండలం గోపవరం గ్రామంలో పోలీసులు కార్టన్ సెర్చ్ నిర్వహించారు. ఆదివారం తెల్లవారుజామున గ్రామంలోని పలు ఇళ్ళల్లో అకస్మికంగా మహానంది ఎస్ఐ రాంమోహన్‌రెడ్డి సిబ్బందితో తనిఖీలు నిర్వహించారు. గత నాలుగు రోజుల క్రితం యువకుడిపై హత్యాయత్నం జరిగిన విషయం తెలిసిందే. ఈసందర్భంగా ఉన్నతాధికారుల అదేశాలమేరకు గ్రామంలో తనిఖీలు చేపట్టినట్ల తెలిపారు. ఈతనిఖీల్లో మద్యం బాటిళ్ళను స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. ఈసందర్భంగా ఎస్ఐ గ్రామస్థులకు కొన్ని సూచనలు చేయడంతో పాటు అల్లర్లకు, అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరంగా చర్యలుంటాయని హెచ్చరించారు.

## 23 నుంచి కోటి సంతకాల సేకరణకు సర్వం సిద్ధం

– వైసీపీ కన్వీనర్ బైటింటి రమేష్ నాయుడు

**కోడుమూరు, అక్టోబర్ 19, ప్రభాతవార్త ః**



ఈ నెల 23వ తేది నుంచి నియోజకవర్గ కేంద్రమైన కోడుమూరు పట్టణంలో 16 నెలల కూటమి ప్రభుత్వ వైఫల్యాలపై జనంలోకి వెళ్లి కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి సర్వం సిద్ధం చేశామని కోడుమూరు మండల వైసీపీ కన్వీనర్ బైటింటి రమేష్ నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమాలను వచ్చే నెల 25వ తేది వరకు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమాన్ని స్థానిక బిసి కాలనీ నుంచి ప్రారంభమవుతోందని, ఈ కార్యక్రమానికి వైసీపీ శ్రేణులు అధిక సంఖ్యలో తరలొచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి కోడుమూరు నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త కోట ,, హర్షవర్ధన్‌రెడ్డి,వైసీపీ నాయకులు ఆదిమూలపు సతీష్,మాజీ శాసన సభ్యులు ఎం.మణిగాంధీలు హాజరవుతారన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ వైపల్యాలను ఎండగడుతూ గత వైసీపీ ప్రభుత్వం ప్రజలకు అమలుపర్చిన పథకాలను తీసుకెళ్తున్నామన్నారు. రాష్ట్రంలో గత వైసీపీ ప్రభుత్వం మంజూరు చేయించిన 17 ప్రభుత్వ వైద్య కళాశాలల్లో 5 వైద్యశాలలనే నిర్వహిస్తోందన్నారు. కూటమి ప్రభుత్వం అమలుపరుస్తున్న పిపి3 వల్ల నేడు రాష్ట్రంలో 40 శాతం పి.జి సీట్లను కోల్పోవాల్సి వచ్చిందన్నారు. అలాగే కూటమి ప్రభుత్వం ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేట్ పరం చేసే ఆలోచనల్లో వుందన్నారు. అంతే గాక ఆ పాలనతో ప్రజలకందించాల్సిన పథకాల వైపల్యాలపై మాజీ ముఖ్యమ ంత్రి వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలతో కోటి సంతకాల సేకరణకు శ్రీకారం చుట్టిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి నియోజకవర్గంలో విజయవంతం చేస్తామని స్పష్టం చేశారు.

## 9 చోట్ల కాకర్స్ వ్యాపారులకు అనుమతి

**కోడుమూరు, అక్టోబర్ 19, ప్రభాతవార్త ః**



కోడుమూరు అగ్ని మాపక కేంద్ర పరిధిలో ఉన్న కోడుమూరు,గూడూరు,సి.బెళగల్ మండలాల పరిధిలో 9 చోట్ల బాణ సంచా వ్యాపారులకు అనుమతి ఇచ్చామని అగ్ని మాపక కేంద్ర అధికారి మహబుబ్ అబ్దుల్లా తెలిపారు. వీరికి ఈ నెల 21వ తేది వరకు బాణ సంచాలను విక్రయించుకోవాలని సూచించారు. అంతే గాక మూడు రోజుల పాటు సాగే ఈ వ్యాపారాలల్లో ఎలాంటి అగ్ని ప్రమాదం జరుగకుండా అవసరమైన చర్యలు వ్యాపారస్థులకు హెచ్చరికలను తెలియజేశామన్నారు. ప్రతి లైసెన్స్ పొందిన కాకర్స్ వ్యాపారస్థుల దగ్గర తప్పని సరిగా 1 డ్రమ్ము నీటిని ఏర్పాటు చేసుకోవడమే గాక ఇసుక,ఫైర్ గ్యాస్ సిలీండర్లను ఉంచుకోవాలని పేర్కొన్నారు. అంతే గాక ఈ వ్యాపారాలు ముగిసే వరకు తమ శాఖకు చెందిన అగ్నిమాపక సిబ్బంది నిరంతరం పర్యవేక్షిస్తారని చెప్పారు. కోడుమూరులో 6,గూడూరు 2,సి.బెళగల్ మండలంలో ఒక చోట కాకర్స్ విక్రయాలను ఏర్పాటు చేయించామన్నారు. తాముా సూచించిన నిబంధలను కాకర్స్ వ్యాపారస్థులు నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవన్నారు.

## సిద్దాపురం టిడిపి సీనియర్ నాయకులు ఎస్తేరును పరామార్శించిన తెలుగు తమ్ములు

: రోడ్డు ప్రమాదంలో గాయపడిన నాయకుడికి భరోసా : టిడిపి పార్టీకి అన్ని విదాలుగా కృషి చేసిన నాయకుడు : టిడిపి మండల సీనియర్ నాయకులు శివప్రసాద్‌రెడ్డి, ఈశ్వర్‌రెడ్డి

**ఆత్మకూరు, అక్టోబర్ 19, ప్రభాతవార్త :**



రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆనారోగ్యంతో బాధపడుతున్న టిడిపి సీనియర్ నాయకుడు ఎస్తేరును ఆదివారం మండల పరిధిలోని సిద్దాపురం గ్రామంలో టిడిపి మండల సీనియర్ నాయకులు శివ ప్రసాద్‌రెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ వెంకటరమణ, బుజ్జి, నాగేశ్వరరావుల ఆధ్వ ర్యంలో తెలుగు తమ్ములు పరామార్శించారు. ఈ సందర్బంగా టిడిపి సీనియర్ నాయకులు మాట్లాడుతూ టిడిపి అన్ని విదాలుగా కృషి చేసి ఎన్నికలో ఎంతో కష్టపడిన నాయకుడు ఎస్తేరు అని కొనియడారు. శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి సహాకారంతో కార్యకర్తలకు, నాయకులకు ఎల్లవేళాల ఎంఎల్‌ఏ అండదండలు ఉంటాయని అన్నారు. ఆనారోగ్యంతో బాధపడుతున్న ఎస్తేరు విషయం తెలియడంతో వెంటనే ఆయన నివాసంలో పరామార్శించేందుకు తెలుగు తమ్ములు తరలి వెల్లడం జరిగిందని అన్నారు. ఆనారోగ్యంతో బాధపడుతున్న కార్యకర్తలకు, నాయకులకు, టిడిపి అండగా ఉంటుందని వివరించారు.

## రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్

: చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండండి.

**కర్నూలు, అక్టోబర్ 19, ప్రభాతవార్త ప్రతినిధి:**



జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు జిల్లాలో నేరనియంత్రణ , శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు అధికారులు అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలలో రౌడీ షీటర్లకు , నేరచరిత్ర గలవారికి , చెడు నడత కలిగిన వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు.సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీసు అధికారులు హెచ్చరించారు.

## డీఎస్సీలో ప్రతిభ కనబరిచిన ఓబులేసుకు ఘన సన్మానం

**చిప్పగిరి, అక్టోబర్, 19, ప్రభాతవార్త :**



చిప్పగిరి మండల పరిధిలోని దేగల హాల్ గ్రామంలో స్వర్గీయ పెద్ద పోతన్న కుమారుడు ఓబులేసు డిఎస్సీలో ప్రతిభ సాధించి హిందీ పండితులు గా విజయం సాధించిన సందర్భంగా గ్రామంలో ఓబులేసుకి ఘనంగా పూలమాల శాలువా తో ఆదివారం సన్మానం చెయ్యడం జరిగింది. ఈ సన్మాన కార్యక్రమం లో చిప్పగిరి వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ జూటూరు మారయ్య , పంచాయతీరాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బెల్డోన ఓబులేసు, జిల్లా అధికార ప్రతినిధి ఉనేబది మల్లికార్జున, చిప్పగిరి మాజీ ఎంపిటిసి మల్లికార్జున, తాలూకా బూత్ కన్వీనర్ లోకనాథ్, సీనియర్ నాయకుడు కుందన గుర్తి నాగప్ప, దేగల పాడు గ్రామ పెద్దలు జూటూరు లాల్ స్వామి, దయ్యాల పోతున్న, జూటూర్ లింగన్న, నంచర్ల దేవేంద్ర, బళ్లారి మేస్త్రి సుంకన్న, ఉనేబది ఒళ్ళయ్య, దయ్యాల ధనుంజయ పాల్గొన్నారు.

## రైతులకు డ్రోన్లు పంపిణీ

**ఎమ్మిగనూరు రూరల్, అక్టోబరు 19, ప్రభాతవార్త ;**




పట్టణంలోని ఎం ఎల్ ఏ నివాసం నందు విలేకరుల సమావేశం లో ఆదివారం రైతులకు డ్రోన్లు పంపిణీ చేసిన ఎం ఎల్ ఏ బి వి జయ నాగేశ్వర్ రెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే బి వి మాట్లాడుతూ మాచాపురం నందవరం గ్రామాలకు చెందిన ఇద్దరు రైతులకు, 80 సబ్సిడీ రాయితీతో పది లక్షల రూపాయలు విలువ గల వ్యవసాయ డ్రోన్లను ఎమ్మెల్యే బివి. జయనాగేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా రైతులకు పంపిణి చేశారు.రైతు సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోందని, రైతులకు అన్నదాత సుఖీభవ, రైతు సేవ కేంద్రం ద్వారా యూరియా, అనేక సలహాలు సూచనలు,పంట నమోదు మొదలగు అనేక కార్యక్రమాలు చేపడుతుందని ఆయన అన్నారు. మాకు సహాయం చేసిన ఎమ్మెల్యే బి వి కు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేసి శాలువా పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి పార్టీల నాయకులు, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ మల్లయ్య, తే దే పా నాయకులు చంద్ర శేఖర్,మండల అధ్యక్షులు ఖాసీం వలి కార్యకర్తలు, యువకులు పాల్గొన్నారు.

## బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి కేఈ కుటుంబం

– టీడీపీ తాలూకా తెలుగు యువత నాయకుడు ఈడిగ చంద్రశేఖర్‌గౌడ్

**మద్దికెర, అక్టోబరు 19, ప్రభాతవార్త ;**



రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా టీడీపీ ప్రభుత్వం పనిచేస్తుందని టీడీపీ తాలూకా తెలుగు యువత నాయకుడు ఈడిగ చంద్రశేఖర్‌గౌడ్ అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి కేఈ కుటుంబం అని తెలిపారు. అలాంటి కుటుంబంపై లేనిపోని ఆరోపణలు చేయడం సమంజం కాదన్నారు. వైసీపీ నాయకులు రాజకీయంగా లబ్ధి పొందడానికి అపోహాలను సృష్టిస్తున్నారన్నారు. కురువ బిసన్న కుటుంబం చంపింది ఎవరో జిల్లాకే తెలుసు అని, సొసైటీ సీఈఓ కురువ సోమన్న ఇంతవరకు ఆచూకీ లేదన్నారు. ఇలా ఎన్నో కుటుంబాలను పొట్టన పెట్టుకుంది మీరు కాదా అని ఆయన ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, గడ్డం రామాంజనేయులు, జంబునాథ్, రాయుడు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## సుబ్రహ్మణ్యేశ్వర దేవాలయంలో వీఆర్‌ఏలకు వస్త్రాలు పంపిణీ

**మద్దికెర, అక్టోబరు 19, ప్రభాతవార్త ;**



మండలకేంద్రమైన మద్దికెరలో వెలిసిన సంతాన ప్రాప్తి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి దేవాలయంలో షష్టి ఉత్సవాల్లో భాగంగా తహసీల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న వీఆర్‌ఏలకు ఆదివారంనాడు ఆలయ నిర్వాహకులు ఎస్.విజయప్రసాద్‌యాదవ్ వస్త్రాలను పంపిణీ చేశారు. నవంబర్ నెలలో జరిగే షష్టి ఉత్సవాలు జయప్రదం చేయాలన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న 12 మంది వీఆర్‌ఏలకు స్వామివారి చిత్రపటం, వస్త్రాలతో సన్మానం చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు ఎస్.విజయప్రసాద్‌యాదవ్, భక్తులు పాల్గొన్నారు.

## నవంబర్ 8న జోనల్ స్థాయి ఇండోర్ ఆటల పోటీలు



**ఆదోని, అక్టోబర్ 19, ప్రభాతవార్త :** విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు ప్రతి ఏడాది రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఆదోని జోనల్ స్థాయి ఇండోర్ ఆటల పోటీలను వచ్చే నెల నవంబర్ 8వ తేదీన శ్రీ మల్లికార్జున విద్యాలయ హై స్కూల్ లో పోటీలను నిర్వహించడం జరుగుతుందని రోటరీ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ సైఫుల్ల కార్యదర్శి, మేఘనాథ్ రెడ్డిలు తెలిపారు. ఆదివారం రోటరీ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ నవంబర్ 8వ తేదీన ఇండోర్ ఆటల పోటీల్లో భాగంగా చెస్, రూబిక్ క్యూబ్, డ్రాయింగ్, హెలిక్యుషన్, క్విజ్ పోటీలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనే విద్యార్థిని విద్యార్థులు ముందస్తుగా తమ వివరాలను నమోదు చేసుకోవాలని తెలిపారు. క్రీడా పోటీలకు సంబంధించి తమ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు, వ్యాయామ ఉపాధ్యాయులకు పూర్తి సమాచారాన్ని తెలియజేయడం జరుగుతుందని సభ్యులు తెలిపారు. నవంబర్ 29, 30 వ తేదీల్లో ఆదోని జోనల్ స్థాయి అవుట్డోర్ క్రీడా పోటీలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రోటరీ క్లబ్ సభ్యులు జీవన్ సింగ్, శ్రీధర్ రెడ్డి, రాయచోటి సుబ్బయ్య, సోమశేఖర్ రెడ్డి, పద్మనాభయ్య శెట్టి, సందీప్ రెడ్డి, విట్టా రాజేష్, సాబీర్ అహ్మద్, హుస్సే న్ భాష, శివకుమార్ పాల్గొన్నారు.

## 27,28 తేదీన జరిగే నిరాహార దీక్షను జయప్రదం చేయండి

**ఆదోని, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త :**




భారత కార్మిక సంఘాల సమాఖ్య( ఐఎఫ్టియు ) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదోని రాయలసీమ మిల్లు కార్మికుల జనరల్ బాడీ సమావేశం వేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి వెంకప్ప మాట్లాడుతూ ఈనెల 27,28, 29 జరగబోయే రాయలసీమ మిల్లు సమస్యలపై రిలే నిరాహార దీక్షను జయప్రదం చేయాలని మాట్లాడారు. ఈ విషయంపై మాట్లాడుతూ మిల్లు మూతపడి 25 సంవత్స రాలు అవుతున్న దాదాపుగా 150 మంది కార్మికులకు గ్రాటిట్యూ , పిఎఫ్, పెన్షన్ తదితర సమస్యలు ఇప్పటివరకు పరిష్కారం కాలేదు.వీటి మీద కార్మికులు అనేక సంవత్స రాలుగా ఆందోళన కార్యక్రమాలు చేస్తున్న మిల్లు యాజమాన్యం తీవ్ర నిర్లక్ష్యం చేస్తూ కార్మికులకు తీవ్ర ద్రోహం చేయడం జరుగుతున్నది . యాజమాన్యానికి ప్రధాన రాజకీయ పార్టీ నాయకులు అండదండలు ఉండదముతో కార్మికుల సమస్య ఇప్పటివరకు పరిష్కారం కాకుండా ఉన్నది . ఇప్పటికే కార్మికుల సమస్యను ప్రభుత్వం దృష్టికి ఎమ్మెల్యే పార్థసారథి దృష్టికి తీసుకువచ్చిన సమస్య మాత్రం ఇప్పటివరకు పరిష్కారం కావడం లేదు. వారు కూడా కార్మికుల సమస్యను పరిష్కరించడంలో తీవ్ర నిర్లక్ష్యం చేయడం జరుగుతున్నది. కావున ఇప్పటికైనా ప్రభుత్వం ఎమ్మెల్యే పార్థసారథి కార్మిక సమస్యల మీద స్పందించి రాయలసీమ స్విమ్మింగ్ మిల్ యాజమాన్యం మీద ఒత్తిడి చేసి కార్మికులకు రావాల్సి న బకాయిలను, వారి సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని కోరుచున్నాము. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని మాట్లాడారు. ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లికార్జున, ఐఎఫ్టియు నాయకులు నారాయణ, మిల్లు కార్మికులు కుమార్, మల్లికార్జున, ఖాదర్,రెడ్డి, మోషన్స్ పాల్గొనడం జరిగినది.

## అనుమతి ఉన్న వారు మాత్రమే టపాసులను విక్రయించాలి

– ఎస్ఐ దిలీప్‌కుమార్

**హొళగుంద, అక్టోబరు19, ప్రభాతవార్త;** హొళగుంద మండలంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు దీపావళి పండగ సందర్భంగా అనుమతి ఉన్న వారు మాత్రమే టపాసులు (బాణసంచా) విక్రయించాలని ఎస్ఐ దిలీప్‌కుమార్ అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లడుతూ అనుమతి లేనివారు టపాసులు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వ నిబంధనలకు లోబడే విక్రయించాలన్నారు. టపాయాలను విక్రయించే ప్రదేశంలో భద్రత నియమాలను పాటించాలన్నారు. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## మంత్రి ఆదేశానుసారం శుభ్రపరచిన గురుకుల పాఠశాల పక్కన ఉన్న స్థలం

**కర్నూలు అర్బన్, అక్టోబర్ 19, ప్రభాతవార్త ;**

గిరిజన సంక్షేమ శాఖ మరియు మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి ఆదేశాల మేరకు కర్నూలు బి క్యాంపు లోని జిల్లా గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల ను అభివృద్ధి దిశగా చర్యలు ప్రారంభమయ్యాయి.విద్యార్థుల కోరిక మేరకు పాఠశాల పక్కన ఉన్న ఖాళీ స్థలంలో డార్మెటరీ మరియు ఆట స్థలం (ప్లే గ్రౌండ్) ఏర్పాటు చేయాలంటూ విద్యార్థులు చేసిన వినతికి మంత్రి సంధ్యారాణి తక్షణమే స్పందించి పాఠశాల పక్కన ఉన్న స్థలాన్ని పరిశీలన చేసిన విషయం విదితమే మంత్రి గుమ్మడి సంధ్యారాణి పాఠశాల పక్కన ఉన్న ఖాళీ స్థలాన్ని జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారి దేవల్ల సురేష్‌కు సూచనలు జారీ చేశారు. స్థలాన్ని శుభ్రపరచి, డివిజనల్ ఇంజనీరు ద్వారా అవసరమైన అంచనా వ్యయం సిద్ధం చేయించి, తన దృష్టికి సమర్పించాలంటూ మంత్రి ఆదేశించారు.జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారి దేవల్ల సురేష్ అధికారులతో కలసి తక్షణమే ఖాళీ స్థలాన్ని క్లీన్ చేయించారు. విద్యార్థుల కోసం డార్మెటరీ మరియు ప్లే గ్రౌండ్ ఏర్పాటుకు చర్యలు చేపట్టమని, అంచనా వ్యయాన్ని మంత్రి కు పంపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ అధికారి దేవల్ల సురేష్ వెంట పాఠశాల ప్రిన్సిపల్ ఎం. సలోమి అధికారులు, టీచర్లు ఉన్నారు

## నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక

**కోవెలకుంట్ల, అక్టోబరు 19, ప్రభాతవార్త :**



కోవెలకుంట్ల, సంజామల మండలాలకు చెందిన ఉపాధ్యాయుల నూతన కార్యవర్గంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల 2025, 2026, 2027 సంవత్స రాలకు సంబందించి నిర్వ హించారు. నూతన కార్యవర్గానికి జల్లా ప్రదాన కార్యదర్శి కె.విశివయ్య , జిల్లా అద్యక్షులుగా యం.రామచంద్రారెడ్డి ఏకగ్రీవంగ ఎన్నుకున్నారు. సంజామల మండల అద్యక్షులుగా డిఈసి విద్యాసాగరు, కార్యదర్శిగావిజయబాస్కర్ ఉపాద్యక్షులుగా జే.సునీల్,రామాంజనేయులు జి.ఇబ్రహీం యన్‌పుల్లయ్య, కార్యదర్శులుగా బి.పద్మ, శేఖరుడి.లక్ష్మిప్రసన్న, వి.నీలిమరాని, ఈ.సుంకన్న, సూర్యనారాయణశెట్టి, జిల్లా కౌన్సి లర్‌గా కె.నాగేంద్ర, పి.మద్దయ్య, డి.షరీప్, కె.హమీద్‌బాష, జి.సేదాకరు, కె.ఖాజావుశేని, ఎన్నుకున్నారు. కోవెలకుంట్ల మండలానికి అద్యక్షులుగా యస్.వేదవ్యాస్, ప్రదాన కార్యదర్శిగా జే.ప్రేమకుమారు, ఉపాద్యాక్షులుగాయం,కళ్యాణకుమారు, డి.దస్తగిరి, యం,ప్రసన్నలోఇ్మ, అర్.ప్రసాదు,కార్యదర్శులుగా కె.సుదాకరు, వి.శ్రీదేవి,,కె.సునీల్, జిల్లా కౌన్సి లర్గగ డి.శ్రీనివాసులు, బి.అదినారాయణ, వి.వేంకటేశ్వర్లు ఏకగ్రీవముగా ఉన్నుకున్నారు.

## వీరశైవ లింగాయతీలకు ఓబీసీలో చేర్చండి

– హొళగుంద వీరశైవ లింగాయతీ సంఘం నాయకులు శివశంకర్‌గౌడ్, జంపాపుర బసవ, గవిసిద్దల వినతి

**హొళగుంద, అక్టోబరు 19, ప్రభాతవార్త ;**



వీరశైవ లింగాయతీలకు ఓబీసీలో చేర్చాలని ఆంధ్రప్రదేశ్ లింగాయతీ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ స్వప్నను ఆదివారం అనంతపురంలో హొళగుంద వీరశైవ లింగాయతీ సంఘం నాయకులు శివశంకర్‌గౌడ్, జంపాపుర బసవ, గవిసిద్దలు కోరారు. అలాగే మడకశిర ఎమ్మెల్యే వి.ఎం.ఎస్.రాజును కలిసి ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న వీరశైవ లింగాయతీల తరపున గళం విప్పిన మొట్టమొదటి ఎమ్మెల్యే మడకశిర అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్యే అయిన వి.ఎం.ఎస్.రాజుకు పూలమాలలు వేసి శాలువాతో సన్మానించారు. వీరశైవ లింగాయతీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు దొడ్డబసప్ప, కుమారప్ప, బసవ తదితరులు పాల్గొన్నారు.

## అటవీశాఖలో.. భద్రతలేని ఉద్యోగం..!?

**(మొదటి పేజీ తరువాయి ) :** ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో టైమ్ స్కేల్ క్రింద కనీస వేతనం కల్పించాలనే విషయాని గత ప్రభుత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రొటెక్షన్ వాచ్చర్లు నిరసన కార్యక్రమాలు ఎన్నో చేపట్టారు. అయితే వారికి కనీస వేతనం కల్పించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవకాశం కల్పించలేక పోయింది. ప్రాణం ఉన్న రోజులు అధికారులు ఇచ్చే వేతనంతోనే విధులు నిర్వహించాలి. లేకపోతే ఏ క్షణమైన మృత్యుఘోష పడాల్సి న పరిస్థితి ప్రొటెక్షన్ వాచ్చర్లకు పోంచివిదంగా మారింది. గత అర్ధరాత్రి వెలుగోడు రేంజ్‌లో విధులు నిర్వహిస్తున్న ప్రొటెచ్చన్ వాచ్చరు లక్ష్మినాయక్ అనే వ్యక్తి రిజర్వు పారెస్టులో విద్యుత్ తీగలకు తగిలి అక్కడికి అక్కడే మృతి చెందిన సంఘటన చోటు చేసుకోవడంతో తోటి ప్రొటెక్షన్ వాచ్చర్లు కన్నీరుమున్నీరు అయ్యారు సంవత్స రాల నుంచి విధులు నిర్వహిస్తున్న ప్రొటెక్షన్ వాచ్చర్ల ఉద్యోగ భద్రత లేకపోవడం ఏదైన ప్రాణాలు పోయిన్నప్పుడు ఉన్నతాధికారులు కనీకరం చూపకపోవడం ఆ కుటుంబానికి భరోసా కలి ్పంచకపోవడంపై పలువురు ప్రొటెక్షన్ వాచ్చర్లు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కష్టపడి చదివి ఉదో ్యగాలు రాక నిరుదో ్యగ జీవితంతో ఉన్నదానిలో తృప్తిపడుతూ అటవీశాఖలో విధులు నిర్వహిస్తున్న ప్రొటెక్షన్ వాచ్చర్లకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఎప్పుడు వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తారు అనే విషయం తెలియాల్సి ఉంటుంది. ప్రొటెక్షన్ వాచ్చరులుగా విధులు నిర్వహించడంతో బేస్ క్యాంపులు, అడవి సంపద, స్మగ్లరుల వేట, వేటగాళ్ల ఉచ్చులు మరెన్నో నియంత్రించే విదంగా ముందుండి అధికారులను నడిపించే శక్తి ప్రొటెక్షన్ వాచ్చర్లకు దక్కిందని చెప్పవచ్చు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోతున్న ప్రొటెక్షన్ వాచ్చర్లకు ఉదో ్యగ భద్రత కల్పించే విదంగా అటవీశాఖ అధికారులు, చొరవ తీసుకుంటారా లేక వారి ప్రాణాలు పోయిన పట్టించుకోరా అనే విషయాని వేచి చూద్దాం.

# లాభాల బాటలో.. మంచాల సహకార సంఘం..

**- 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ.52.86 లక్షలు లాభం - రైతులు రుణాలు చెల్లించి సహకరించండి - సహకార సంఘం చైర్మన్ రామకృష్ణారెడ్డి**




**మంత్రాలయం, అక్టోబరు 19, ప్రభాతవార్త;**

నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయంలో ఉన్న మంచాల సహకార సంఘం బ్యాంకు లాభాల బాట పట్టినట్లు మంచాల సహకార సంఘం చైర్మన్ నల్లగౌను రామకృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత్సరానికి గానూ సహకార సంఘంలో రైతులకు ఇచ్చిన పంట రుణాలు, రైతునేస్తం రుణాలు, రైతుమిత్ర రుణాలు అందించామన్నారు. తద్వారా సహకార సంఘానికి రూ.52,86,477 లాభాలు వచ్చినట్లు తెలిపారు. ఈ రుణాలను సహకార సంఘం పరిధిలోని మాధవరం, చెట్నహళ్లి, రాంపురం, 52-బసాపురం, ఖగ్గల్లు, టి.నారాయణపురం, మంచాల తదితర గ్రామాల రైతులకు రుణాలు అందించామన్నారు. రైతులు కూడా సకాలంలో రుణాలు చెల్లించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా రుణాలను వసూలు చేయడంలో ముందుండిన సీఈఓ తెర్నెకల్ ఖాజా హుసేన్, క్లర్క్ రాఘవేంద్రలు తమ విధులను సక్రమంగా నిర్వహించారన్నారు. ఈ ఏడాది బ్యాంకు పరిధిలోని గ్రామాల రైతుల భూములను అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం రూ.కోటి మంజూరు చేసిందన్నారు. కావునా రైతులు అందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. రుణాలు తీసుకున్న రైతులు అందరూ గత ఏడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా సకాలంలో రుణాలు చెల్లించి సహకార సంఘం అభివృద్ధికి సహకరించాలని కోరారు. సహకార సంఘంలో ఖాతాదారులందరూ ఈకేవైసీ తప్పకుండా చేయించుకోవాలని సూచించారు.

## రాయలసీమ స్పిన్నింగ్ మిల్లు కార్మికుల సమస్యల పరిష్కారానికై నిరాహార దీక్ష

**ఆదోనిటౌన్, అక్టోబరు 19, ప్రభాతవార్త;**




రాయలసీమ స్పిన్నింగ్ మిల్లు కార్మికుల సమస్యల పరిష్కారానికై ఈనెల 27, 28న నిరాహార దీక్ష చేపడుతున్నట్లు ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.వెంకప్ప తెలిపారు. ఆదివారం స్థానిక కార్యాలయంలో ఆదోని రాయలసీమ మిల్లు కార్మికుల జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి వెంకప్ప మాట్లాడుతూ ఈనెల 27, 28, 29వ తేదీల్లో జరగబోయే రాయలసీమ మిల్లు సమస్యలపై రిలే నిరాహార దీక్షను జయప్రదం చేయాలన్నారు. మిల్లు మూతబడి 25 సంవత్సరాలు అవుతున్నా దాదాపుగా 150 మంది కార్మికులకు గ్రాట్యుటీ, పీఎఫ్, పెన్షన్ తదితర సమస్యలు ఇప్పటివరకు పరిష్కారం కాలేదన్నారు. వీటి మీద కార్మికకులలు అనేక సంవత్సరాలుగా ఆందోళన కార్యక్రమాలు చేస్తున్నా మిల్లు యాజమాన్యం తీవ్ర నిర్లక్ష్యం చేస్తోందన్నారు. యాజమాన్యానికి ప్రధాన రాజకీయ పార్టీ నాయకులు అండదండలు ఉండడంతో కార్మికుల సమస్య ఇప్పటివరకు పరిష్కారం కాకుండా ఉందన్నారు. ఎమ్మెల్యే పార్థసారథి దృష్టికి సమస్యను తీసుకెళ్లినా పరిష్కారం కావడం లేదన్నారు. నిరాహార దీక్ష ద్వారానైనా సమస్యను తెలియజేసి పరిష్కరించుకుందామన్నారు. ఈ కారర్రకమంలో ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లికార్జున, ఐఎఫ్‌టీయూ నాయకులు నారాయణ, మిల్లు కార్మికులు కుమార్, మల్లికార్జున, ఖాదర్‌రెడ్డి, మోషన్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నహ్యాట గ్రామ పంచాయతీ అభివృద్ధికి కృషి చేయండి

**- సర్పంచ్ డి.హెచ్.ఎసానుల్లా**

**హొళగుంద, అక్టోబరు 19, ప్రభాతవార్త ;**



చిన్నహ్యాట గ్రామ పంచాయతీ అభివృద్ధికి కృషి చేయాలని ఆలూరు టీడీపీ పార్టీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్‌లను చిన్నహ్యాట గ్రామ సర్పంచ్ డి.హెచ్.ఎసానుల్లా, టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీటీసీ డి.హెచ్.బాషా కోరారు. ఈ మేరకు ఆదివారం ఆలూరులోని టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి, శివప్రసాద్ దంపతులను వారు కలిసి శాలువా వేసి పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నహ్యాట గ్రామ పంచాయతీలోని పెద్దహ్యాట, బి.జె.హళ్లి గ్రామాల్లో నెలకొన్న సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లి, పరిష్కరించాలని కోరారు. మైనార్టీ నాయకులు బి.ఎం.అమీర్‌సాబ్, రహంతుల్లా, ఏసాన్, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

**మహానంది, అక్టోబర్ 19, ప్రభతవార్తః**



ప్రమాదవశాత్తు జరిగిన రోడ్డుప్రమాదంలో ఇద్దరు గాయపడినట్లు స్థానికులు తెలిపారు. ఆదివారం తమడపల్లె గ్రామానికి చెందిన నాగేశ్వర్‌రావు, నాగేంద్రలు ఎదురెదురుగా మోటార్ సైకిళ్ళతో ఢీకొన్నారు. ఈప్రమాదంలో ఇద్దరు తీవ్రంగా గాయపడగా స్థానికులు వీరిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు

## గుండెపోటుతో వ్యక్తి మృతి

**కొలిమిగుండ్ల, అక్టోబర్ 19, ప్రభాతవార్త ః**



కొలిమిగుండ్ల మండలం కోటపాడు గ్రామంలో ఆదివారం ఉదయం పనినిమిత్తం కూలీలను తోలుకొని పొలంలో పనిచేస్తుండగా అకస్మాత్తుగా గైని పెద్ద ఓబులేసుకు ఛాతిలో నొప్పి వచ్చి క్రిందపడి చనిపోయారు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. కోటపాడు గ్రామ టిడిపి మండల ప్రచారకార్యదర్శి శివరామిరెడ్డి మృతదేహానికి నివాళ్లు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. గైని పెద్ద ఓబులేసు మృతితో టిడిపి పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. టిడిపి కార్యకర్తగా పార్టీకి సేవలందించారని ఈయన మృతి పార్టీకి, గ్రామానికి తీరనిలోటన్నారు.

## ముస్లీం మైనార్టీ అమీర్‌గా ముల్ల సాదిక్

**హొళగుంద, అక్టోబరు 19, ప్రభాతవార్త ;**



అనంత కరుణామయుడు, అపార కృపాశీలుడు అయిన అల్లా పేరిట, ఆయన ఆధీనంలో సర్వ కార్యములు చేయబడతాయని నూతనంగా ఎన్నుకోబడిన ముస్లీం మైనార్టీ అమీర్ ముల్ల సాదిక్ అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం మండలకేంద్రమైన హొళగుందలోని బస్టాండులోని మస్జిద్ ఏ సల్ఫియాలో అన్ని మసీదులకు సంబంధించి పెద్దల సమక్షంలో మండలం యొక్క ముస్లీం అమీర్ (మతపెద్ద)ను రాష్ట్ర మైనార్టీ అమీర్ సారథ్యంలో ఎన్నుకోవడం జరిగిందని వారు తెలిపారు. అమీర్‌గా ముల్లా సాదిక్, సెక్రటరీగా సమీవుల్లా జామాయి, నాయబ్ అమీర్‌గా ముల్లావలి, అబ్దుల్‌సుభాన్, ట్రెజరర్‌గా కూడ్లూరు ఉమర్, జాయింట్ సెక్రటరీగా కె.జాకీర్, హెచ్.అమాన్‌లను నియమించినట్లు రాష్ట్ర ముస్లీం మైనార్టీ సభ్యులు తెలిపారు.

## శ్రీరంగనాథ స్వామిని దర్శించుకున్న పీఠాధిపతి

**- స్వాగతం పలికిన ఆలయ అధికారులు - భక్తులకు పీఠాధిపతి ఆశీర్వాదం**

**మంత్రాలయం, అక్టోబరు 19, ప్రభాతవార్త ;**

శ్రీ రంగం పట్టణంలో వెలిసిన శ్రీ రంగనాథస్వామిని మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు ఆదివారం దర్శించుకున్నారు. పీఠాధిపతికి శ్రీరంగనాథస్వామి ఆలయ అధికారులు వివిధ రకాల వాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. పీఠాధిపతిని పల్లకిలో ఊరేగించారు. అనంతరం పీఠాధిపతి శ్రీరంగనాథస్వామిని దర్శించుకున్నారు. విశేష పూజలు నిర్వహించారు. తరలివచ్చిన భక్తులను పీఠాధిపతి ఆశీర్వదించారు.



## మాజీ ఎస్ఎంసీ చైర్మన్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే

**మంత్రాలయం, అక్టోబరు 19, ప్రభాతవార్త ;**



మండల పరిధిలోని మాధవరం గ్రామానికి చెందిన మాజీ ఎస్ఎంసీ చైర్మన్ కురువ జయరాముడును మంత్రాలయం ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి ఆదివారం పరామర్శించారు. గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మాజీ చైర్మన్ జయరాముడు గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే స్వయంగా జయరాముడి ఇంటికి వెళ్లి పరామర్శించాడు. ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. త్వరలోనే సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందాలని ఆకాంక్షించారు. వీరి వెంట వైసీపీ నాయకులు గురుమీటి భీంరెడ్డి తదితరులు ఉన్నారు.

## వెలుగోడులో..కార్యచరణ దాల్చని స్వర్ణాంధ్ర-స్వచ్ఛ అంధ్ర

**వెలుగోడు, అక్టోబరు 19, ప్రభాతవార్త :**



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామాలలో, పట్టణాలలో పారిశుద్ధ్యాన్ని అరికట్టి స్వర్ణ అంధ్ర - స్వచ్ఛాంధ్రకు కోసం అడుగులు వేస్తుంటే, అది వెలుగోడు పట్టణంలో కార్యచరణ దాల్చడం లేదు అనడానికి వెలుగోడు మేజర్ గ్రామపంచాయితీ కార్యాలయ ఎదుట ట్రాక్టర్‌లో దానికి చుట్టుపక్కల ఉన్న చెత్తాయే నిదర్శన అని ప్రజలు అనుకుంటున్నారు. శనివారం గ్రామపంచాయితీ కార్యాలయ పరిసరాలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛ అంధ్ర నిర్వహించి అధికారులు అక్కడినుంచి వెళ్ళి పోయారు. సాయంత్రం ఈ విధంగా కార్యాలయ ఎదుట ట్రాక్టర్‌లో చుట్టు పక్కల చెత్త ఉండి కంపు కొట్టుతుంటే స్వర్ణాంధ్ర-స్వచ్ఛఅంధ్ర అనేది ర్యాలీకి, ప్రతిజ్ఞకు, ఫోటోకు మాత్రమేనని, కార్యక్రమం అయిపోయి 5గంటలకే కార్యాలయం ఎదుట ఇలా ఉంటే , గ్రామాలలోని వీధుల్లో ఎలా ఉంటుందని ప్రజలు చర్చించుకుంటున్నారు.

## టపాసుల వ్యాపారస్తులు ప్రభుత్వ నిబంధనలు పాటించాలి

**- అగ్నిమాపక కేంద్ర అధికారి రామాంజినేయులు**



**ఆదోనిలీగల్, అక్టోబరు 19, ప్రభాతవార్త ;**

దీపావళి పర్వదినం సందర్భంగా పట్టణంలోని స్థానిక మున్సిపల్ గ్రౌండ్‌లో బాణసంచా (టపాసులు) వ్యాపారస్థులు వారివారి దుకాణాలు ప్రవేశపెట్టారు. 20న దీపావళి పర్వదినం ఉన్నందున అగ్నిమాపక కేంద్ర అధికారి ఆదివారం వ్యాపారస్తులకు అవగాహన సదస్సు నిర్వహించారు. టపాకాయాలు అతిప్రపమాదకరమని సూచించారు. వ్యాపార దుకాణాల వద్ద ఫైర్ బాటిల్, ఒక వాటర్ డ్రమ్ము ఉంచాలన్నారు. చిన్న పిల్లలను దుకాణాల్లోపలికి రానివ్వకూడదన్నారు. ప్రభుత్వ నిబంధనలను పాటించాలన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టరీత్యా చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక అధికారులు రత్నం, సిబ్బంది పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం

**- రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ**

**దేవనకొండ, అక్టోబరు 19, ప్రభాతవార్త ;**



కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ పేర్కొన్నారు. ఆవాఆంం మండలంలోని జిల్లెడబుడకల గ్రామంలో షేక్ మహమ్మద్‌హనీఫ్ కుమార్తె వివాహ వేడుకల్లో ఆమె పాల్గొన్నారు. నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోదీ కర్నూలు పర్యటన విజయవంతమయ్యిందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి దిశగా ముందుకెళ్తుందన్నారు. వైజాగ్‌ను సాఫ్ట్‌వేర్ హబ్‌గా మార్చేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. దీని ద్వారా నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. అన్నివర్గాల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని సీఎం చంద్రబాబునాయుడు అమలు పరుస్తున్నాడని తెలిపారు.

## జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి

**మంత్రాలయం, అక్టోబరు 19, ప్రభాతవార్త ;**



కర్నూలు జిల్లా కలెక్టర్ ఎ.సిరిని ఆదివారం కలెక్టర్ కార్యాలయంలో మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి ఎన్.రాఘవేంద్రరెడ్డి పూలబొకేను అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు. అలాగే మంత్రాలయం నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలు, పెరుగుతున్న వలసల గురించి కలెక్టర్‌కు తెలియజేశారు. సమస్యలను త్వరితగతిన పరిష్క రించేలా చర్యలు తీసుకోవాలని విన్నవించినట్లు టీడీపీ ఇన్‌చార్జి తెలిపారు. ఇందుకు కలెక్టర్ సానుకూలంగా స్పందించారని, త్వరలోనే సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారన్నారు.

## వికాస తరంగిణి ఆదోని శాఖకు.. చీఫ్ కో ఆర్డినేటర్‌గా వంకదారు శ్రీనాథ్‌గుప్తా నియామకం

**- హర్షం వ్యక్తం చేసిన సభ్యులు**

**ఆదోనిలీగల్, అక్టోబరు 19, ప్రభాతవార్త ;**



శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్నజీయర్‌స్వామి ఆధ్వర్యంలో నడుస్తున్న అత్యంత ప్రతిష్టాత్మక సంస్థ వికాస తరంగిణి ఆదోని శాఖకు ముఖ్య సమన్వయకర్త (చీఫ్ కో ఆర్డినేటర్)గా వంకదారు శ్రీనాథ్‌గుప్తాను నియమిస్తున్నట్లు ఆ సంస్థ ముఖ్య సంచాలకులు, చ్నినజీయర్‌స్వామి వారి ముఖ్య శిష్యులు శ్రీ భవానీప్రసాద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వికాస తరంగిణణ ద్వారా ప్రతినెలా పుష్యమి నక్షత్రం రోజున స్వర్ణామృత ప్రాసనం అనే అద్భుతమైన ఆయుర్వే మందును భావ ఆయుర్వేద శాస్త్రీయ చికిత్స కేంద్రం ద్వారా చిన్నారులకు అందజేస్తున్నామన్నారు. వికాస తరంగిణి ద్వారా ఆరోగ్య, ఆధ్యాత్మిక, ధార్మిక, సామాజికసేవ, వ్యక్తిత్వ వికాసము, ప్రజ్ఞ (బాల బాలికలకు శిక్షణ తరగతులు), మహిళా వికాస్, యువ వికాస్ లాంటి ఎన్నో సమాజానికి ఉపయోగపడే సేవలను అందిస్తున్నామని సంచాలకులు తెలిపారు. ఈ వికాస తరంగిణిలో ఆదోనిశాఖకు ముఖ్య సమన్వయకర్తగా వంకదారు మమతాశ్రీని, ఆర్థిక సమన్వయకర్తగా యాతగిరి వెంకటేశ్వర్లు, ఆరోగ్య సమన్వయకర్తగా ప్రతాప్ ఈరన్నశెట్టి, యువ వికాస్‌సమన్వయకర్తగా కుప్ప రాజోష్, పౌర సంబంధాల సమన్వయకర్తగా వై.ఎం.రాఘవేంద్ర, రత్నయ్యలను నియమించారని ఆయన తెలిపారు. తన ఎంపికకు కారకులైన చిన్నజీయర్‌స్వామి వారికి, వారి ముఖ్య శిష్యులు శ్రీ భవానీప్రసాద్‌లకు వంకదారు శ్రీనాథ్‌గుప్తా ధన్యవాదాలు తెలిపారు. తన నియామకంతో మరింత బాధ్యత పెరిగిందని, సేవ చేయడానికి తానెల్లప్పుడూ ముందుంటానని చెప్పారు. శ్రీనాథ్‌గుప్తా నియామకం పట్ల సభ్యులు, ఆయన సన్నిహితులు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఉజ్వల గ్యాస్ కనెక్షన్ కోసం దరఖాస్తు చేసుకోండి

**వెలుగోడు, అక్టోబరు 19, ప్రభాతవార్త :**

వెలుగోడు మండలంలోని ప్రజలు ఉజ్వల గ్యాస్ కనెక్షన్ కోసం స్థానిక శ్రీలత గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ యందు దరఖాస్తు చేసుకోవాలని నిర్వాహకులు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉజ్వల గ్యాస్ కనెక్షన్ ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు. కనెక్షన్ కోసం దరఖాస్తు చేసుకొనే వారు రేషన్ కార్డు కలిగి ఉండాలని, అలాగే రేషన్ కార్డులో ఉన్న సభ్యులు ఎవరు కూడా గ్యాస్ కనెక్షన్ తీసుకోకుండా ఉండాలన్నారు. దీనికి సంబందించి పూర్తి వివరాల కోసం శ్రీలత గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ కార్యాలయం యందు సంప్రదించాలన్నారు.

## ఎమ్మెల్యేను తక్కువ చేసి మాట్లాడడం తగదు

**- వాల్మీకి సంఘం నాయకులు**

**దేవనకొండ, అక్టోబరు 19, ప్రభాతవార్త ;**



ఈనెల 16వ తేదీన కర్నూలు పర్యటనకు వచ్చిన ప్రధానమంత్రి మోదీని ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి కలిసి వాల్మీకుల సమస్యలను విన్నవించడం జరిగిందని, ఈ విషయంపై ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి ఎమ్మెల్యేకు హిందీ, ఇంగ్లిష్ రాదు, తెలుగు మాత్రమే వస్తుందని తక్కువ చేసి మాట్లాడడం తగదని వాల్మీకి సంఘం నాయకులు కందనాతి రంగన్న, జొన్నల అంజి, భోగి రాజు, రాజశేఖర్ అన్నారు. ఆదివారం వారు విలేకరులతో మాట్లాడుతూ వాల్మీకుల సమస్యలపై ఎమ్మెల్యే విరుపాక్షి ప్రధానమంత్రికి వినతి పత్రం అందించడం తమకు సంతోషంగా ఉందన్నారు. సమస్యలపై విన్నవించే ఎమ్మెల్యేను ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి తక్కువగా, చులకనగా మాట్లాడడం తగదన్నారు. వీలైతే ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి సమస్యలపై పోరాడాలే గానీ ఇలా మాట్లాడడం మంచి పద్ధతి కాదని వారు పేర్కొన్నారు. ఈ సమావేశంలో వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ రామకృష్ణ, వాల్మీకి నాయకులు గుజ్జల జనార్ధన్‌నాయుడు, బోయ మద్దిలేటి, బోయ సురేష్, బోయ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పొలాల్లోకి దూసుకెళ్లిన కారు

**- భక్తులకు తప్పిన ప్రమాదం**

**మంత్రాలయం, అక్టోబరు 19, ప్రభాతవార్త;**



మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి భక్తులకు ఆదివారం పెద్ద ప్రమాదం తప్పింది. భక్తుల కారు అదుపు తప్పి పొలాల్లోకి దూసుకెళ్లగా భక్తులు ప్రాణాలతో బయటపడ్డారు. వివరాల మేరకు.... బెంగళూరు పట్టణానికి చెందిన ఓ కుటుంబం మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి దర్శనార్థమై కారులో మంత్రాలయంకు బయలుదేరారు. అయితే వేకువజాము సమయంలో కల్లుదేవకుంట గ్రామ సమీపంలో భక్తుల కారు అదుపు తప్పి రోడ్డు పక్కన్నున పొలాల్లోకి దూసుకెళ్లింది. అయితే ఈ ప్రమాదంలో భక్తులకు ఎలాంటి గాయాలు కాకపోవడంతో భక్తులకు ప్రాణాపాయం తప్పింది. మంత్రాలయం పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి ప్రమాదం జరిగిన తీరును తెలుసుకున్నారు.

## మిత్రునికి ఆర్థికసాయం

**గోనెగండ్ల, అక్టోబరు 19, ప్రభాతవార్త :**

గోనెగండ్ల జిల్లా పరిషత్ హైస్కూల్ నందు చదివిన 2004 పదవ తరగతి విద్యార్థులు తోటి మిత్రుడు మిమిక్రి ఆర్టిస్ట్ దాసరి ఓంకార్‌కి ఆర్థికసాయం అందించి అందుకున్నారు. మండలంలోని అయ్యకొండ గ్రామానికి చెందిన దాసరి ఓంకార్ గత కొద్ది రోజులు క్రిత ం గ్రామానికి ఆటోలు వెళుతుండగా ప్రమాదవశాత్తు ఆటో బోల్తా పడింది. అందులో ఉన్న ఓంకార్ కు తలకు గాయం,ఛైయ్ ఫ్యాక్షర్ కాగా వెన్నెముక దెబ్బతింది.అప్పటి నుంచి ఓంకార్ చికిత్స పొందుతున్నాడు.ఈ విషయం తెలుసుకున్న 2004 బ్యాచ్ పూర్వ విద్యార్థులు, ఓంకార్‌కు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నాడని తెలుసుకొని స్నేహితులు అందరు చెయ్ చెయ్ కలిపి రూ.55వేలు జమ చేశారు.ఆదివారం స్నేహితులు అయ్యకొండలోని ఓంకార్ ఇంటికి వెళ్లి పరామర్శించి రూ.55వేలు నగదును అందజేశారు.పూర్వ విద్యార్థులు రంగస్వామినాయుడు,కౌలుట్లయ్య,కిరణ్‌కుమార్ మాట్లాడుతూ మా మిత్రుడు ఓంకార్ కు అన్ని వేళలా అండగా ఉండి అదుకుంటామని తెలిపారు.కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పొట్ట మునిస్వామి, అనిల్, రంగస్వామి,ఉట్ల మునిస్వామి, దూద్ పీరా, జాఫర్, హనుమన్న,ఓ మాభాష, రామాంజినేయులు, శేషప్ప, రాఘవేంద్ర, శ్రీనివాసులు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యుత్ షాక్‌తో.. ప్రొటెక్షన్‌వాచర్ మృతి..!

- మరో ముగ్గురు ప్రొటెక్షన్‌వాచర్లకు తప్పిన ప్రమాదం
- ఫారెస్టు అధికారుల్లో ఉలికిపాటు
- ఫారెస్టులో వన్యప్రాణుల కోసం.. కరెంటు పెట్టిన వేటగాళ్ళు
- సంఘటన సమీపంలో మోటార్ సైకిల్.. విచారణ చేపట్టిన పోలీసులు





**పాములపాడు, అక్టోబర్ 19, ప్రభాతవార్త:** అడవి సంరక్షణ, వన్యప్రాణుల సంరక్షణ కోసం నిత్యం తమ జీవితాలను పణంగా పెట్టి ఫారెస్టు అధికారులు రాత్రి పగలు తమ తమ బిటి పరిధిల్లో విధి నిర్వహణ చేస్తున్నారు. అందులో భాగంగా శనివారం రాత్రి సుమారు 10 గంటల సమయంలో పాములపాడు మండలం బానకచర్ల సమీపంలోని ఫారెస్టు బీట్ అఫీసర్ వెంకటేశ్వర్లు సమక్షంలో ప్రొటెక్షన్ వాచర్లు చింతకుంట్ల రాముడు, రాంభూపాల్, విజయ్‌కుమార్, అరుణ్‌కుమార్, లక్ష్మణ్ నాయక్‌లు పె ట్రో లింగ్ నిర్వహిస్తున్న సమయంలో ఓ మోటార్ రోడ్డు దూరంగా ఫారెస్టులో ఉండడంతో అనుమానంతో ఫారెస్టు లోకి ప్రొటెక్షన్ వాచర్లు వెళ్లారు. కంటికి కనిపించని బైండింగ్ వైర్ కరెంటుతో ఉండడంతో ముందుకు వెళ్లిన ప్రొటెక్షన్ వాచర్ లక్ష్మణ్ నాయక్‌కు తగలడంతో ఒక్కసారిగా గట్టిగా కరెంటు వైర్ అని కేకలు వేయడంతో మిగిలిన నలుగురు వాచర్లు ఒక్కసారిగా వెనక్కువచ్చి ఊపిరిపీల్చుకొని వైర్ వెంట వచ్చి 11 కెవికి కరెంటు సప్లయిని తీసివేసి వెంటనే లక్ష్మణ్‌నాయక్‌కు ఆత్మకూరు వైద్యశాలకు తరలించారు. అప్పటికే లక్ష్మణ్‌నాయక్ మరణించినట్లు డాక్టర్లు పేర్కొన్నారు. ఈఘటనతో అధికారులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. ఈకరెంటు వైర్లు తాకి ఈప్రాంతంలో నక్క, జంగపిల్లిలు మృతిచెందాయి. సంఘటన స్థలానికి సమీపంలో ఏపి39ఎంపి9020 నంబరు గల మోటార్ సైకిల్ ఉండడంతో మోటార్ సైకిల్ అధారంగా పోలీసులు విచారణ చేపట్టారు. ఈ మోటార్ సైకిల్ మిడుతూరు మండలం జలకనూరు గ్రామానికి చెందిన టి వెంకటేశ్వర్లుదిగా గుర్తించి విచారణ వేగవంతం చేశారు. ఫారెస్టు అధికారులు డాగ్ స్క్వాడ్‌ను తెప్పించి ఘటన విచారణ చేయగా డాగ్‌స్క్వాడ్ భానుముక్కల వైపుగా వెళ్లడంతో అటువైపుగా పోలీసు అధికారులు పరుగులు తీశారు. ఈఘటనపై ఫారెస్టు బీట్ అఫీసర్ వెంకటేశ్వర్లు ఫిర్యాదు మేరకు పాములపాడు ఎస్ఐ సురేష్‌బాబు కేసు నమోదుచేసుకొని లక్ష్మణ్‌నాయక్ మృతదేహాన్ని పోస్టుమార్టం తరలించారు. ప్రొటెక్షన్ వాచర్ లక్ష్మణ్ నాయక్ వెలుగోడు గ్రామంలో జమ్మినగర్‌కు చెందినవారు. ఆయనకు భార్య, ఇద్దరు కూతుళ్లు, ఇద్దరు కూమారులున్నారు. లక్ష్మణ్‌నాయక్ మరణంతో కుటుంబంలో విషాదచాయలు అలుముకున్నాయి.

**లక్ష్మణ్‌నాయక్ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుంది: ఫారెస్టు రేంజ్ అఫీసర్**

జీసన్ అహ్మద్ తహిర్..లక్ష్మణ్ నాయక్ కుటుంబానికి ప్రభుత్వం నుండి అన్నివిధాలుగా సహకారం ఉంటుందని కుటుంబానికి రావాల్సిన ప్రయోజాలన్ని వచ్చేవిధంగా చూస్తామన్నారు.

**వేటగాళ్ళ పథకం ఎప్పటి నుంచి...**

భానకచర్ల సమీపంలోని ఫారెస్టులో కొంతకాలం నుండి వేటగాళ్ళ పథకం కొనసాగిస్తున్నట్లు సంఘటన స్థలం రుజువు చేస్తుంది. కరివేన విద్యుత్ సబ్‌స్టేషన్ నుండి భానకచర్లకు గ్రామానికి వెళ్లె 11కెవి లైన్‌కు వేటగాళ్లు ఎంతో నైపుణ్యం కలిగిన రీతిగా ఫారెస్టులో సుమారు 561 మీటర్ల వరకు కర్రలు పాతి కర్రల పైభాగంలో మద్యం సీసాలను పైకప్పుగా తొడిగి ఆ సీసాలకు కంటికి కనబడని సన్నటి బైండింగ్ వైరును చుట్టుకుంటూ 561 మీటర్ల వరకు వైర్‌లో పెట్టారు. ఈ వైరు దాదాపుగా ఏవ్వరికి కనిపించనివిధంగా ఉంటుంది వేటగాళ్ల రాత్రిళ్ళు కరెంటు సప్లయి ఇచ్చి అడవి జంతువుల వేట కొనసాగిస్తున్నట్లు తెలిసింది. భానకచర్ల, భానుముక్కల గ్రామాల ప్రజల ఈసంఘటన స్థలాన్ని చూసి ఒక్కసారిగా భయాందోళన చెందారు. రైతులు నిత్యం, గొర్లకాపర్లు, పసుల కాపర్లు వెళ్తుంటారని ఇంతటి అఘాయిత్యానికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని కోరుతున్నారు. ఈకార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ రమణ, చెన్నయ్య, ఫారెస్టు అధికారులు పాల్గొన్నారు.

# మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ.. సంతకాల సేకరణ



**- పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి**

**వెల్దుర్తి, అక్టోబర్19, ప్రభాతవార్త :** కూటమి ప్రభుత్వం మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ వైఎస్సార్సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపడుతున్నామని పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి అన్నారు. మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణంలోని వైకాపా కారా ్యలయంలో ఆదివారం మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి చెరుకులపాడు ప్రదీప్‌కుమార్‌రెడ్డి, ఆర్టీఐ విభాగం రాష్ట్ర ప్రధానకార్యదర్శి కొత్తూరు వెంకటేశ్వరరెడ్డి, జడ్పీటీసీ దాదిపోగు సుంకన్న, జిల్లా, మండల కమిటీ నాయకులతో కలిసి కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అందరిచేత మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి సంతకాలు చేయించారు. పత్తికొండ నియోజకవర్గ వైకాపా యూత్ ప్రెసిడెంట్ బోయినపల్లి నర్సింగ్ అశోక్‌కుమార్‌రెడ్డితో పాటు అందరితో సంతకాల సేకరణ కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 5 సంవత్సరాల పాలనలో చరిత్రలో ఎన్నడూ లేని విధంగా మన రాష్ట్రానికి 17 ప్రభుత్వ మెడికల్ కళాశాలలు తీసుకొచ్చారని గుర్తు చేశారు. వాటిని కొనసాగిస్తే జగనన్నకు మంచి పేరు వస్తుందనే దురు ద్దితో తన బినామీల కోసం పిపిపి పేరును అడ్డుపెట్టుకున్నారని ధ్వజమెత్తారు. పేదలకు ఆరోగ్యశ్రీ 108,104, అమ్మఒడి, ఉచిత విద్య, వైద్యం వంటి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను జగనన్న అన్నివర్గాలకు మేలు చేస్తూ అమలు చేశారని వివరించారు. కరోనాను సైతం ఆరోగ్యశ్రీలో చేర్చి నిరుపేదలందరికి ఉచితవైద్యం అందించారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి చెరుకులపాడు ప్రదీప్‌కుమార్‌రెడ్డి, ఆర్టీఐ విభాగం రాష్ట్ర ప్రధానకార్యదర్శి కొత్తూరు వెంకటేశ్వరరెడ్డి, జడ్పీటీసీ దాదిపోగు సుంకన్న, సూదేపల్లి శరభారెడ్డి, పత్తికొండ నియోజకవర్గ వైకాపా యూత్ ప్రెసిడెంట్ నర్సింగ్ అశోక్ కుమార్‌రెడ్డి, రాధాక్రిష్టారెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, ముని, అల్లుగుండు శ్రీరాంరెడ్డి, నర్సాపురం క్రిష్ణారెడ్డి, నార్లాపురం సర్పంచ్ కోటిరెడ్డి, జగదీశ్వరమ్మ, జి. యస్. ఆరిఫ్, రామళ్లకోట శ్రీనివాసులు, విక్రవ ఎసింహారెడ్డి, చక్రపాణిరెడ్డి, బిటినాయుడు, బాష తదితరులు పాల్గొన్నారు.



# సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణి



**ఎమ్మిగనూరు రూరల్ సెప్టెంబర్ 19 ప్రభాతవార్త :** మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 13 మంది బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి కింద 6.57లక్షల విలువ చేసి చెక్కులను ఆదివారం ఎమ్మెల్యే నివాసం నందు విలేకరుల సమావేశం లో డాక్టర్ బి వి జయ నాగేశ్వర్ రెడ్డి బాధితుల కు చెక్కులు పంపిణి చేశారు. ఈ సందర్బంగా ఏం ఎల్ ఏ బి వి మాట్లాడు తూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 16 నెలలోనే సూపర్ సిక్స్, సూపర్ జి ఎస్ టీ, తల్లికి వందనం వంటి పథకాల తో ఏ పి దుసుకుపోతున్నదని అలాగే ఇప్పటివరకు ఎమ్మిగనూరు నియోజకవర్గంలోని 122 మంది బాధితులుకు ఒక కోటి పన్నెండు లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు ను అందజేశామని ఆయన తెలియజేశారు. బాధిత ప్రజలు ఎం ఎల్ ఏ బి వి కి శాలువా పూల మాలతో సత్కరించి ధన్యవాదము తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# వైసీపీ నాయకుడి మృతికి సంతాపం

**- మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి**



**బనగానపల్లె, అక్టోబర్19, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని ఎల్ఐసి అఫీసురోడ్డులో గల వైసీపీ నాయకుడు, 97వ బూత్ కమిటీ కన్వీనర్ జున్ను మాబుసా (60) గుండె పోటుతో ఆదివారం మృతి చెందడం జరిగింది. మృతి చెందిన విషయాన్ని తెలుసు కున్న బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సీనియర్ వైసీపీ నాయకుడు కాటసాని ప్రసాద్, వైసీపీ అవుకు మండల కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డిలు ఆయన నివాసానికి చేరుకొని మృతదేహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి వైసీపీ మైనార్టీ విభాగ రాష్ట్ర కార్యదర్శి అక్తర్ జాయిద్ వుశేన్, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీశైలంలో త్రిస్టార్ హోటల్ పనులు ప్రారంభం



**శ్రీశైలంప్రాజెక్టు, అక్టోబరు19, ప్రభాతవార్త :** శ్రీశైలక్షేత్రంలో త్రిస్టార్ హోటల్ పనులు జరుగుతున్నాయి. ఈ హోటల్ భవన నిర్మాణంకు దేవదాయశాఖ నుండి మార్చి నెల 2023 వ సంవత్సరంలో భూమి కేటాయింపులు జరిగాయి. శ్రీ వెంకటేశ్వర లాడ్జి ప్రవేట్ లిమిటేడ్ వారి పేరున దాదాపు రెండు ఎకరాల భూమి కేటాయించినట్లు తెలిసింది. ఈ నిర్మాణ పనులు 214 గదులతో రూపుదిద్దుకోనున్నది. శ్రీశైలక్షేత్రంకు వచ్చే భక్తులకు విడిది, ప్యూర్ వెజిటేరియన్‌తో హోటల్ నిర్వహణ ఉండనున్నట్లు తెలిసింది. పిలిగ్రిమ్స్ టూరిజంలో భాగంగా పుణ్యక్షే త్రాలు ఎక్కడైతే ఉన్నాయొ అక్కడ ఈ హోటల్స్ ఏర్పాటు చేయడం జరుగుతుంది. మొదటగా శ్రీశైలంలో, రెండవదిగా కర్ణాటకలో హంపి, మూడవదిగా తిరవునామలై, నాలుగవదిగా గానికపూర్, ఆయా ప్రాంతాల్లో పిలిగ్రిమ్స్ కొరకు ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఈ హోటల్ పనులు పూర్తి అయితే శ్రీశైలక్షేత్రంకు ఇతర ప్రాంతాల నుండి మరింత మంది భక్తులు పెరిగే అవకాశం లేకపోలేదు. దిని ద్వారా ఎంతో మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాది లబించే అవకాశం ఉంది. ఈ ప్రవేట్ త్రిస్టార్ హోటల్‌కు దేవదాయశాఖ నుండి భూమి కేటాయింపులకు గాను ఎటువంటి షరతులతో అప్పగించారో తెలియాల్సి ఉంది.

# రోడ్డు ప్రమాదములో వెలగటూరు విద్యార్థి మృతి

**కోవెలకుంట్ల, అక్టోబరు 19, ప్రభాతవార్త**

రాజంపేటే రోయచోటి రహదారిలో రోడ్డు ప్రమాదములో వెలగటూరు బికెట్ విద్యార్థి మృతి చెందాడు. వివరాలలోకి వెళ్లితే రాజంపేటలోని బోయినపల్లిఅన్నమాచార్య కళాశాల నందు కోవెలకుంట్ల మండలం వెలగటూరు గ్రామానికి చెందిన మదుసూనదరెడ్డి ఈశ్వరమ్మ దంపతుల కుమారు మహేంద్రరెడ్డి బికెట్ మొదటి సంవత్సరము చదువుతున్నారు. అయితే అది వారము తన బైకుపై వేగముగా వస్తు విద్యుత్ స్థంబాన్ని డీకొట్టడముతో అక్కడిక్కడే మృతి చెందాడు, అతనపి వద్ద ఉన్న అదారాలను బట్టి మృతుడు వెలగటూరు గ్రామానికి చెందిన వాడుగా గుర్తించి కోవెలకుంట్ల పోలీసులకు సమాచరాము ఇవ్వడము జరిగింది. దీనితో తల్లిదండ్రులకు సమాచారము ఇవ్వగా వారు మృతదేహము కొరకు రాజంపేటకు వెల్లారు.

# పద్మశాలి నగర్‌లో సమస్యలు వెంటనే పరిష్కరించాలి



**ఆదోని అక్టోబర్ 19 ప్రభాతవార్త :** పట్టణంలోని పద్మశాలి నగర్ లో సమస్యలను పరిష్కరించాలని కాలనీవాసులు మాజీ ఇంచార్జ్ టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుడిసె కృష్ణమ్మకు విన్నవించారు. అనంతరం మనం మాట్లాడుతూ ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి దృష్టికి పద్మనగర్ కాలనీవాసుల సమస్యలను తీసుకెళ్తానని ప్రజలకు హామీ ఇచ్చారు మండిగిరి గ్రామ పరిధిలో గల పద్మశాలి నగర్ ప్రాంత ప్రజలు అనేక ప్రాథమిక సౌకర్యాల లేమితో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చాలా సంవత్సరాలుగా ఈ ప్రాంతం అభివృద్ధి కార్యక్రమాలకు దూరంగా ఉండడం వల్ల ప్రజల జీవన స్థాయి దెబ్బతిన్నది. ప్రధాన సమస్యలు:రోడ్ల పరిస్థితి దారుణంగా ఉంది: కాలనీలోని రహదారులు పూర్తిగా దెబ్బతిన్నాయి. వర్షాకాలంలో రహదారులు బురదమయంగా మారి ప్రజలు నడవడమే కాక వాహనాలు నడపడం కూడా కష్టంగా మారింది. డ్రైనేజీ సదుపాయం లేదు: సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం వల్ల వర్షపు నీరు ఇళ్లలోకి చేరి దుర్వాసన, దోమలు, ఆరోగ్య సమస్యలు వస్తున్నాయి. వీధి దీపాల కొరత: రాత్రి వేళల్లో చీకటి నెలకొని మహిళలు, వృద్ధులు భయంతో బయటకు రావడం లేదు. రాత్రిపూట దొంగతనాలు జరగుతున్నాయి. తాగునీటి సమస్య: సరైన తాగునీటి సరఫరా లేక ప్రజలు ప్రైవేట్ ట్యాంకర్లపై ఆధారపడుతున్నారు. తాగునీటి నాణ్యత కూడా సంతృప్తికరంగా లేదు. శుభ్రత లోపం: చెత్త సేకరణ సక్రమంగా జరగక, మురికి నీరు నిల్వ ఉండటం వల్ల పర్యావరణ కాలుష్యం తీవ్రంగా పెరిగింది. వెంటనే కొత్త సీసీ రోడ్లు నిర్మించాలి. సక్రమమైన డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయాలి. వీధిదీపాలు ఏర్పాటు చేసి రాత్రివేళ భద్రత కల్పించాలి. తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలి. పద్మశాలి నగర్ ప్రజలు రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కలెక్టర్, స్థానిక ప్రజా ప్రతినిధులను ఈ సమస్యలను అత్యవసరంగా పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. "మేము అనేక సార్లు అధికారులకు విన్నవించుకున్నాం కానీ ఎటువంటి పరిష్కారం రాలేదు. కనీసం ఇప్పుడు అయినా ప్రభుత్వం స్పందించి మాకు న్యాయం చేయాలి." – పద్మశాలి నగర్ ప్రజలు వీటన్నింటినీ ఎమ్మెల్యే గారు దృష్టికి తీసుకెళ్లి తప్పకుండా తొందర్లోనే సమస్యల పరిష్కరించే విధంగా ప్రయత్నం చేస్తానని గుడిసె ఆది కృష్ణము ప్రజలకు హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎక్స్ సర్పంచ్ ఎక్స్ సర్పంచ్ బియ్యం గోపాల్ బాబురావు దేవేంద్ర లక్ష్మీనారాయణ నాగరాజు పద్మనగర్ కాలనీవాసులు మహిళలు పాల్గొన్నారు

# విజయవంతమైన జియస్‌టి అవగాహణ కార్యక్రమాలు




**నంద్యాల, అక్టోబరు 19, ప్రభాతవార్తప్రతినిధి**

జిల్లాఓ జిఎస్టి 2.0 (సూపర్ జిఎస్టిసూపర్ సేవింగ్ ) సంస్కరణలపై ప్రజల్లో విస్తృత అవగాహణ కార్యక్రమము నిర్వహించగా అది విజయవంతుము అయిందని వాణిజ్య పన్నుల శాఖ డిప్యుటి కమీషనర్ మనోహరు అన్నారు. అదివారము కలెక్టరేట్‌లోని పిజిఅర్‌యస్‌హాల్లో .జిఎస్టి 2.0(ఉత్సవ్) అవగాహణ కార్యక్రమాల ముగింపు సమావేశం జరిగింది. ఈసందర్బముగా డిప్యుటి కమీషనరు మాట్లాడుతూ జిల్లా కలెక్టరు రాజకుమారి జేసి కోల్లబత్తుల కార్తీక్ మార్గదర్శకత్తములో జిల్లా లోని అన్ని విబాగాల సహకారముతో జిఎస్టి2.0(ఉత్సవ్) అవగాహణ కార్యక్రమాలుప్రజాప్రతినిదులను బాగస్వామ్య చేసుకుని ప్రజల్లో విస్తృతంగా అవగాయణ కల్పించామన్నారు. జిఎస్టి సంస్కరలు వ్యాపారులు వినయోగదారుల మద్య సులభమైన పన్ను విదానము పారదర్శకతను తీసుకునిరావడమే లక్ష్యమని అయన తెలిపారు. గతంలో ఉన్న నాలుగు జిఎస్టి స్లబ్ (5,12,18,28)శాతమును సంక్షిప్తపరచి రెండు స్లాబ్‌లుగా మార్చడముకొన్ని వస్తువులపై అర్థమయ్యే విదముగా వివరించామని చెప్పారు. జిఎస్టి సంస్కరణ వల్ల చిన్న వ్యాపారులు స్వయం ఉపాదిదారులు వినియోగదారులకు లాభం కలుగుతోందని చెప్పారు. మొదట వారం మెస్మా గ్రామ సచివాలయ సిబ్బందితో అవగాహణ కార్యక్రమాలు నిర్వహించాలని రెండవ వారము వ్యవసాయ అనుబంద శాఖలతో మూడవ వారము మున్సపల్ పంచాయతీ రాజ్ సాంఘిక సంక్షేమ శాఖల సిబ్బందితో నాల్గవవారము టూరి.జం రవాణా, విద్యుత్‌సిబ్బందితో ప్రజాప్రతినిదులతో కలిసి గ్రామ సభలు ఏర్పాట్లు చేసి ప్రజల్లో విస్తృతంగా అవగామణఫ కల్పించామన్నారు. స్థానిక వ్యాపార ప్రితినదిఉలతో చర్చలు జరిపి సంస్కరణల ప్రబావముపై సవిరముగా వివరించామన్నారు. జిల్లాలో జిఎస్టి2.0పైప్రజల్లో సానుకూల స్పందన లబించిందన్నారు. భవిషత్తులో ప్రజలకు మరింత సులభమైన సేవలు అందించేందుకు హెల్ప్‌లైన్ సలమా డెప్కులు ఏర్పాటు చేయనున్నామన్నారు. జిల్లాలోని అన్ని శాఖల సమన్వయంతో ఈ అవగాహణ కార్యక్రమాలు సమర్దవంతముగా పూర్తియ్యామని చెప్పారు. మున్సపల్ కమీషనరు శేషన్న మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సెప్టెంబరు 22నుండి అమలు చేస్తున్న కొత్త జిఎస్టి విదానము వల్ల నిత్యవసర వస్తువులు ఎలక్రానిక్ పరికరాలుపై తగ్గింపుతో ప్రజలకు నేరుగా లాబాలు కలుగుతున్నాయని చెప్పారు. ప్రజల్లో పన్నుల అవగామణ పెరగడము వల్ల మార్కెట్‌లో పారదర్శకత వినాయోగాదారుల విశ్వాసముపెరుగుతుందని చెప్పారు.

# నాగలూటి గని కార్మికుల సమస్యను ముఖ్యమంత్రి దృష్టికీ.. : మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి

**- నాపరతి గనుల్లో రాయల్టీ అపాలి**

**నందికొట్కూరు, అక్టోబరు19, ప్రభాతవార్త :** నందికొట్కూరు నియోజకవర్గంలోని నాపరతి గనుల్లో ప్రభుత్వం వసూలు చేస్తున్న రాయల్టీని వెంటనే అపాలని, నాపరతి గనుల్లో పని చేస్తున్న నిరుపేద గని కార్మికులను ప్రభుత్వమే అదుకోవాలని గని కార్మికుల సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, నంద్యాల ఎంపీ డాక్టర బైరెడ్డి శబరి దృష్టికి తీసుకోని వెళ్తానని మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. అదివారం నాగలూటి గ్రామంలో దామగట్ల, బ్రాహ్మనకొట్కూరు, మిడ్తూరు, పిరసరావుపేట, నాగలూటి తదితర గ్రామాల నాపరతి గని కార్మికుల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ రెక్కాడితే గాని డిక్కాడని గని కార్మికుల నుంచి గనుల శాఖ రాయల్టీ వసూలు చేయడం అన్యాయమన్నారు. నాపరతి గనుల్లో పని చేసే కార్మికులకు అదుకోవాల్సిందిపోయి, గని కార్మికుల నుంచి ప్రభుత్వం రాయల్టీ వసూలు చేయడం సరికాదన్నారు. వేలాది కుటుంబాలు తమ ఇల్లు, పొలాలు తాకట్టు పెట్టి వివిధ బ్యాంకుల్లో అప్పులు చేసి ట్రాక్టర్లుకొని నాపరతి గనులపై అధారపడ్డారనీ, రాయల్టీ కారణంగా నాగలూటి ప్రాంతంలో నాపరతి గనులుమూతపడితే నందికొట్కూరు నియోజకవర్గంలో వేలాది గని కార్మికుల కుటుంబాలు ట్రాక్టర్ల కోసం తెచ్చుకున్న అప్పు కట్టలేక జీవనోపాది కోల్పోయి రోడ్డున పడాల్సివస్తుందన్నారు. మీకష్టానికి జరుగుతున్న నష్టాన్ని, కార్మికులకు జరుగుతున్న అన్యాయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నంద్యాల ఎంపీ డాక్టర్ శబరి, రాష్ట్ర గనుల శాఖ, భూగర్భ శాస్త్ర శాఖ మంత్రి కొల్లు రవీంద్ర దృష్టికీ తీసుకెళ్ళి కార్మికులకు న్యాయం జరిగేలా చేస్తానన్నారు. కార్మికులకు ప్రభుత్వం అదుకోకుంటే అవసరమైతే న్యాయస్థానానికి వెళ్ళి కార్మికులకు న్యాయచేస్తానని మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి కార్మికులకు హామీ ఇచ్చారు.



# ఆత్మకూరు పోలీస్ సబ్ డివిజన్‌లో.. కార్డెన్ సెర్చ్ ఆఫరేషన్

: రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో విస్తృతదాడులు

: గ్రామీణ ప్రాంతాలలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠినమైన చర్యలు



**ఆత్మకూరు, అక్టోబర్19, ప్రభాతవార్త:** పోలీసు సబ్ డివిజన్ పరిధిలో ఆదివారం ఆత్మకూరు రూరల్ సర్కిల్ సిఐ సురేష్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో కార్డెన్‌సెర్చ్ ఆఫరేషన్ విజయవంతంగా దాడులు చేశారు. వెలుగోడు మండల పరిధిలోని అబ్దులాపురం గ్రామంలో శాంతి భద్రతల పరిరక్షణ చట్టవ్యతిరేక కార్యకలపాలపై భద్రత భరోసా కల్పిస్తూ ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించే విదంగా విధులు నిర్వహిస్తున్నారు. నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్, ఆత్మకూరు డిఎస్పీ ఆర్.రామాంజి నాయక్ ఆదేశాలతో నేర చరిత్ర కలిగి అనుమానిత ఇళ్లలో తనిఖీలు చేపట్టడం జరిగిందని అన్నారు. మొత్తం పోలీసు సబ్ డివిజన్ పరిధిలో సరైన ధృవపత్రాలు లేని 12 ద్విచక్ర వాహానాలు, 20లీటర్ల నాటుసారా, 24 క్వాటర్ బాటిళ్లు స్వాదీనం చేసుకోవడం జరిగిందన్నారు. అనంతరం చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదాలు, సైబర్ క్రైమ్ నేరాలు, గ్రామీణ ప్రాంతాల ప్రజలు ముఖ్యమైన ప్రదేశాలలో ప్రాధాన్యత నేరాలపై ప్రజలు అవగాహన కల్పించుకోవడంలో ముందుండాలన్నారు. నేర నియంత్రణ శాంతి భద్రతల పరిరక్షణకు కార్డెన్‌సెర్చ్ ఆఫరేషన్ ప్రతివారం కొనసాగిస్తామని వివరించారు. ప్రజలు పోలీసులకు సహకరించి శాంతి భద్రతలపై అప్రమత్తంగా ఉండాలని వివరించారు. ఈ దాడులో వెలుగోడు ఎస్ఐ సురేష్‌బాబు, పోలీసు స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.



# ఒకే రోజు భార్యభర్తలు మృతి



**ప్యాపిలి అక్టోబరు 19 ప్రభాతవార్త:** పాణిగ్రహణ సమయంలో చివరి క్షణం వరకు కలిసి ఉంటామని వధూవరుల చేత పురోహితులు ప్రమాణం చేయించి వివాహ తంతు జరిపిస్తారు. వివాహం అయిన తరువాత కలిసి జీవించే దంపతులు ఇద్దరు మృత్యువు కూడ తమను విడదీయలేదని ఒకే రోజు గంట వ్యవధి తేడాతో మృతి చెందిన దంపతులు నిరూపించారు. ప్యాపిలికి చెందిన అరవేటి లక్ష్మీనారాయణ(90), వెంకటలక్ష్మమ్మ (77) దంపతులు అనారోగ్య సమస్యలతో ఆదివారం మృతి చెందారు. ఉదయం ఆరున్నర గంటల ప్రాంతంలో వెంకటలక్ష్మమ్మ మృతి చెందారు. భార్య మృతి చెందడంతో తీవ్ర మనస్థాపానికి గురైన భర్త లక్ష్మినారాయణ పదిన్నర గంటలకు మృతి చెందారు. వీరికి నలుగురు కుమారులు ఉన్నారు. ఇప్పటికే ఇద్దరు కుమారులు మృతి చెందారు. మూడవ కుమారుడు సతీష్ దగ్గర ఉంటున్న దంపతులు కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధ పడుతున్నారు. గంటల వ్యవధిలో వృద్ధ దంపతులు మృతి చెందడంతో కుటుంబంలో విషాదం నెలకొంది. అరవేటి లక్ష్మీ నారాయణ లైబ్రేరియన్ గా పని చేస్తూ 1993 లో పదవీ విరమణ పొందారు. ఒకే రోజు గంటల వ్యవధిలో మృతి చెందడం చర్చనీయాంశంగా మారింది..

# కార్తీకమాస మహోత్సవాలకు బీసీ రాజారెడ్డికి ఆహ్వానం

**- యాగంటి క్షేత్రంలో ఈనెల 22 నుంచి నవంబర్ 20వ తేది వరకు కార్తీకమాస మహోత్సవాలు**

**- ఉత్సవాలకు హాజరుకావాలని బీసీ రాజారెడ్డికి ఆహ్వానం**



**బనగానపల్లె, అక్టోబర్ 19, ప్రభతవార్త:** జిల్లాలో ప్రముఖ శైవక్షేత్రమైన యాగంటి శ్రీఉమామహేశ్వరస్వామి దేవస్థానం నందు ఈనెల 22వ తేది నుండి నిర్వహించనున్న కార్తీకమాస మహోత్సవాలకు బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డిని ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఈమేరకు ఆలయ కార్యనిర్వాహణ అదికారి పాండురంగారెడ్డి యాగంటిపల్లె ఉప సర ్పంచ్ బండి మౌళీశ్వర్‌రెడ్డి ఆలయ అర్చకులు బీసీ రాజారెడ్డికి ఆహ్వానపత్రికను అందజేశారు. ఈనెల 22 నుంచి నవంబర్ 20 తేది వరకు యాగంటి క్షేత్రంలో కార్తీకమాస మహోత్సవాలు అత్యంత వైభవంగానిర్వహిస్తున్నట్లు తెలిపారు. నవంబర్ 5న ప్రత్యేకంగా కార్తీక దీపోత ్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉత్సవాల్లో పాల్గొని ఉమామహేశ్వరస్వామివార్లను దరి ్శంచుకోవాలని బీసీ రాజారెడ్డిని ఆలయ అధికారులు ఆహ్వానించారు. ఈసందర ్బంగా బీసీ రాజారెడ్డి మాట్లాడుతూ యాగంటి క్షేత్రానికి తెలుగు రాష్ట్రాలతో పాటు కర్నాటక, తమిళనాడు, తెలంగాణ తదితర సుదూర ప్రాంతాల నుంచి శివభక్తులు వేలాది వస్తారని వారు ఇబ్బందులు పడకుండా అవసరమైన సౌకర్యాలు కల్పించాలని సూచించారు. కార్తీకమాస మహోత్సవాలకు సంబంధించిన ఏర్పాట్ల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆలయ వారి ్షక ఆదాయం పెంచేందుకు వృద్ధిచేయడంతో పాటు లడ్డు ప్రసాదంలో నాణ్యతను పెంచి భక్తులకు అందజేసేందుకు ఆలయ ఈవో పాండురంగారెడ్డి, మౌలీశ్వర్‌రెడ్డిలను ప్రత్యేకంగా అభినందించారు.

# అరుదైన పురస్కారం..

**నంద్యాల, అక్టోబరు 19, ప్రభాతవార్తప్రతినిధి**

విజయవాడ నగరంలో ఈరోజు తుమ్మలపల్లి కళాక్షేత్రంలో సిసిసి (క్యాంపెనియన్షిప్ కమ్యూనిటీ చేంజ్ మేకర్) అవార్డ్స్ 2025 కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సమాజ సేవా రంగంలో విశిష్టమైన సేవలు అందిస్తున్న వివిధ రంగాల స్వచ్ఛంద సేవకులను ఈ సందర్భంగా పురస్కరించారు. ఈ కార్యక్రమంలో నంద్యాలకి చెందిన సమాజ సేవకుడు, విజయ బ్లడ్ సెంటర్ కోఆర్డినేటర్ మరియు ఆసరా సొసైటీ అధ్యక్షుడు షేక్ బాబా ఫక్రుద్దీన్ గారికి "క్యాంపెనీయన్షిప్ కమ్యూనిటీ చేంజ్ మేకర్ అవార్డు 2025" లభించింది. ఆయన ఎన్నో రక్తదాన శిబిరాలు, అన్నదాన కార్యక్రమాలు, అనాధ పిల్లలకు సహాయం, మరియు సమాజ సేవా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా సామాజిక రంగంలో విశిష్ట సేవలందించారు. ఈ సందర్భంగా అవార్డు అందుకున్న షేక్ బాబా ఫక్రుద్దీన్ మాట్లాడుతూ – ఈ అవార్డు నాకు అందించడం ఎంతో గౌరవంగా భావిస్తున్నాను. సిసిసి అవార్డు నిర్వాహకులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నాను. అలాగే నా పిలుపు మేరకు ఏ ఆపదలోనైనా రక్తదానం చేయడానికి ముందుకు వచ్చే నా రక్తదాత మిత్రులకే ఈ అవార్డును అంకితం చేస్తున్నాను అని తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మైనారిటీ సంక్షేమ మరియు న్యాయశాఖ మంత్రి శ్రీ ఎన్.ఎం.డి.ఫరూక్ గారు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్సీ శ్రీ టీ.డి.జనార్ధన్ గారు, మాజీ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి శ్రీ ఇంతియాజ్ ।తిలీ గారు, సోషల్ ఇన్ఫ్లుయెన్సర్ శ్రీ బ్రదర్ సిరాజుర్ రహ్మాన్ గారు, మరియు ముస్లిం సమాజానికి చెందిన ప్రముఖులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సిసిసి అవార్డు నిర్వాహకులు షబ్బీర్ గారి చేతులమీదుగా షేక్ బాబా ఫక్రుద్దీన్ గారు ఈ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను అందరూ ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో వివిధ రంగాల్లో సేవలందిస్తున్న స్వచ్ఛంద సేవకులు, సామాజిక కార్యకర్తలు, మరియు సిసిసి సంస్థ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.